తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





## వజ్రాల పేరుతో బురుడీ..
### -ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు

పలమనేరు,జూలై 18,ప్రభాతవార్త:
వజ్రాల పేరుతో ఓ వ్యక్తిని బురుడీ కొట్టించే ప్రయత్నంలో ఇద్దరు నిందితులు పోలీసులకు పట్టబడిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది.సిఐ చంద్రశేఖర్ కథనం మేరకు... మండలంలోని మండిపేట కోటూరుకు చెందిన కన్నయ్య గౌడుకు అదే గ్రామానికి చెందిన చంద్రశేఖర్ అలియాస్ డేవిడ్,పందేరుపల్లెకు చెందిన శ్రీనివాసులు వారి వద్ద సుమారు 20లక్షల విలువ చేసే 15 వజ్రాలు ఉన్నాయని వాటిని రూ.10లక్షలు విక్రయిస్తానని నగదు తీసుకువచేస్తే వజ్రాలు అందిస్తానని నమ్మించారని తెలిపారు.అయితే అప్పటికే డేవిడ్,శ్రీనివాసులు కన్నయ్య గౌడుకు వజ్రాలు అందించి పరీక్షించుకోమని పంపివేసి వారు ఏర్పాటు చేసుకున్న వ్యక్తులను కన్నయ్య గౌడును బెదిరించి వజ్రాలను చోరీ చేపించటానికి ప్రణాళికలు ఏరా ్వటు చేసుకుని వజ్రాలు చోరీ అయిన అనంతరం డేవిడ్,శ్రీనివాసులు మా వజ్రాలు మాకు అందించాలని లేకుండే రూ.10లక్షలు ఇవ్వాలని వసూలు చేసే ప్రయత్నం చేశారని బాదితుడు కన్నయ్య ఫిర్యాదు మేరకు ఇద్దరుని అరెస్టు చేసి విచారణ చేస్తున్నామని తెలిపారు.

## గంగమ్మ ఆలయపునర్నిర్మాణ పనులు వేగవంతం
### -ఎమ్మెల్యే భూమన



తిరుపతి,జులై 18ప్రభాతవార్త:
తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులు మరింత వేగవంతం చేసి పూర్తిగా భక్తులకు అందుబాటులోకి తీసు కురావాలని ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఉదయం గంగ మ్మ ఆలయానికి చేరుకుని నగరగ్రామదేవత గంగమ్మను దర్శించుకున్నారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఇఒ ఎం.మునికృష్ణయ్య అర్చ కులు ఎమ్మెల్యేకు గంగమ్మ దర్శనం కల్పిం చారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

# కుప్పం ప్రజలపై చంద్రబాబుకు మమకారం లేదు

### ప్రజల పేదరికం చూసే సంక్షేమ పథకాల అమలు -రాష్ట్ర మంత్రి డా॥ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి





కుప్పం బహిరంగసభలో ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, హాజరైన జనం

కుప్పం, జూలై 18 ప్రభాతవార్త
కుప్పం ప్రజలపై ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుకు మమకారం లేదని, కుప్పం ప్రజలకు ఏం చేశారని రాష్ట్ర అటవీ, గనులు,విద్యుత్ శాఖ మంత్రి డా॥ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కుప్పం బస్టాండులో మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మంత్రి ప్రసంగించారు. కుప్పంలో చంద్రబాబు ఓట్లు అడగరని, నామి నేషన్ వేసేందుకు రారని ఆయన తాబేదార్లు మాత్రం ఉంటారని పేర్కొన్నారు. కరోనా లాంటి సమయంలో సైతం చెప్పిన తేదీల్లో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. అదే ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు లోకేష్‌లు హైదరాబాద్‌లో నాలుగు గోడల మధ్య దాక్కున్నారని విమర్శించారు. ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం పేరు చెబితే దివంగత వైఎస్ గుర్తుకువస్తారన్నారు. అలాగే ఆమ్మఒడి, ఆసరా, చేయూత పథకాలు చెబితే సిఎం జగన్ గుర్తు వస్తారని ప్రజలు చిరకాలం చెప్పుకునేలా చంద్రబాబు అమలు చేసిన పథకం ఒక టుందా అని ప్రశ్నించారు. ప్రజల పేదరికం చేసే సిఎం జగన్ సం క్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం సిఎంకు రెండు కళ్లు అన్నారు. ఐదేళ్ల పాలనలో చంద్రబాబు హం ద్రీ-నీవా పనులు పూర్తి చేయక వదిలేశారని సిఎం జగన్ ఆదేశా లతో యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని ఈ పనులను సిఎం జగన్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కుప్పంకు ఏది అడిగినా ముఖ్యమంత్రి మంజూరు చేస్తున్నారన్నారు. కుప్పం మున్సిపాలిటీకి 60కోట్లు ప్రత్యేక నిధులు, తాగునీటికి 16 కోట్లు కేటాయించారన్నారు. నాలుగేళ్ల పాలనలో ఒక్క కుప్పం మున్సిపాలిటీలోనే ప్రజలకు 134 కోట్లు వివిధ సంక్షేమ పథకాల కింద అందించామన్నారు. అలాగే కుప్పం మున్సిపాలిటీలో 92కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చిత్తూరు ఎం.పి.రెడ్డెప్ప, జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు భరత్, సిపాయి సుబ్రమణ్యం, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, పికెఎం ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, వన్నియకులక్షత్రియ కార్పోరేషన్ ఛైర్మన్ వనిత శ్రీను, సీనియర్ నేతలు ఎంఆర్‌సిరెడ్డి, కృష్ణమూర్తి, రెడ్డెప్ప, నరేష్‌కుమార్‌రెడ్డి, ఎపిసిఎస్‌సి డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, ఎపిఐడిసి డైరెక్టర్ నందకుమార్, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు మునస్వామి, హాఫీజ్, ఎంపిపి అశ్విని, జడ్పీటిసి ఎడిఎస్ శరవణ, కౌన్సిలర్లు, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**లోకేష్ నీ వయస్సెంత.. పవన్ నోట్లో పుళ్లు పడతాయి : చిత్తూరు ఎం.పి. రెడ్డెప్ప**

మంత్రి పెద్దిరెడ్డిని పాపాల పెద్దిరెడ్డి, పుంగనూరు పుడింగి అని విమర్శిస్తున్నావు.. లోకేష్ నీ వయస్సెంత..ఆయన గురించే మా ట్లాడే యోగ్యత నీకుందా అని చిత్తూరు ఎం.పి. రెడ్డెప్ప విమర్శిం చారు.కనీసం వార్డు మెంబర్‌గా గెలవని లోకేష్ పెద్దిరెడ్డిని విమర్శిస్తే సహించేది లేదనా ్నరు. మంత్రి పెద్దిరెడ్డి సత్తా ఏంటో చంద్రబాబుకు తెలుసన్నారు.తాము విజిల్ వేస్తే మటాష్ అవు తారని, తాము చేతులకు గాజులు తొడుక్కోలేదన్నారు. కుప్పంలో వైకాపా బలం పెరిగిందని తెదేపా భూస్థాపితం అయిందని వ్యాఖ్యానించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఓ వెధవ అని ప్రజలకు మేలు చేస్తున్న వాలంటీర్లను తిడుతున ్న పవన్ నోట్లో పుళ్లు పడతాయని విమర్శించారు. తాము తప్పులు చేసి ఉంటే ప్రజలు తమను నిలదీయాలని కోరారు.

**కుప్పంలో చంద్రబాబును ఎన్నేళ్లు మోస్తారు .. పనిచేయకుంటే కాళ్లు మొక్కుతా - ఎమ్మెల్సీ భరత్**

కుప్పంలో ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడును ఎన్నేళ్లు మో స్తారు అని జనం ఆలోచించాలని ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. అస లు కుప్పం ప్రజలు చంద్రబాబుకు ఎందుకు ఓట్లేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించా లని తాను అన్ని వేళలా కుప్పంలో అందుబాటులో ఉంటానన్నారు. చెప్పిన పనులు చేయకుంటే కాళ్లు మొక్కుతానని పేర్కొన్నారు.

**పవన్ కళ్యాణ్ కేవలం నటుడే.. ఏమీ చేయరు - టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్**

పవన్ కళ్యాణ్ కేవలం నటుడు మాత్రమే అని ఆయన ఏమీ చే యరని టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్ విమ ర్శించారు. పవన్‌కు పరిపాలన తెలియదన్నారు. సిఎం జగన్ కాపు లకు అన్యాయం చేశారని అంటున్న పవన్ కళ్యాణ్ ఈ విషయంగా బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు.

### జగనన్న తోడు
# చిరు, వీధి వ్యాపారులకు భరోసా

**నవరత్నాలు అమలులో చరిత్ర సృష్టించిన సిఎం వైఎస్ జగన్**
**19,692 లబ్దిదారులకు రూ.21.21 కోట్లు జమ - డిప్యుటీ సిఎం నారాయణస్వామి**




లబ్దిదారులకు జగనన్న తోడు మెగా చెక్కును అందిస్తున్న డిప్యుటీ సిఎం నారాయణస్వామి, కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తదితరులు.

చిత్తూరు, జులై 18 ప్రభాతవార్త:
చిరు, వీధి వ్యాపారులకు భరోసా కల్పించి, వారిని అప్పుల ఊబి నుండి రక్షించడానికి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న తోడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని డిప్యుటీ సిఎం నారాయణస్వామి పేర్కొన్నారు. తాడేపల్లి సిఎం క్యాంపు కార్యాలయం నుండి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంగళవారం వరుసగా నాల్గవ ఏడాది మొదటి విడతగా జగనన్న తోడు ద్వారా లబ్ది చేకూర్చే కార్యక్రమంను వర్చువల్ విధానంలో కంప్యూటర్ బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి వర్చువల్ విధానంలో డిప్యుటీ సిఎం నారాయణస్వామి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ సగిలి షన్మోహన్, మేయర్ అముద తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యుటీ సిఎం మాట్లాడుతూ చిరు, వీధి వ్యాపారులు, త్రోపుడు బండ్లు, రోడ్ల ప్రక్కన టిఫిన్ షాపులు నిర్వహించే వారు, సాంప్రదాయ కళాకారులైన కలంకారీ, తోలుబొమ్మలు, కుమ్మరి, కొండపల్లి బొమ్మల వ్యాపారులు, పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారుల నుండి అధిక వడ్డీలకు డబ్బులు తీసుకొని తిరిగి చెల్లించలేక అప్పుల పాలయ్యేవారని పేర్కొన్నారు. అలాంటి చిరు వ్యాపారులను అప్పుల ఊబి నుండి రక్షించడానికి జగనన్న తోడు పథకం ద్వారా సిఎం వైఎస్ జగన్ ఒకొక్క చిరు వ్యాపారుడికి పెట్టుబడిగా రూ.10 వేలు బ్యాంకుల నుండి అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కలెక్టర్ సగిలి షన్మోహన్ మాట్లాడుతూ జగనన్న తోడు పథకం ద్వారా చిరు, వీధి వ్యాపారులకు అండగా వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జగనన్నకు తోడు, వడ్డీ రీఎంబర్స్‌మెంట్‌లకు సంబంధించిన మెగా చెక్కును డిప్యుటీ సిఎం నారాయణస్వామి, కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ ఆముదలు లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈడిగ కార్పొరేషన్ ఛైర్మన్ శాంతి, జడ్పీ వైస్ ఛైర్మన్ రమ్య, జడ్పీ మహిళా స్థాయి సంఘ కమిటీ ఛైర్మన్ భారతి, డిఆర్‌డిఏ పిడి డిఎంకె తులసీ, ఎల్‌డిఎం హరీష్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### జాబిలి కక్ష్యకు చేరువవుతున్న
# చంద్రయాన్-3



శ్రీహరికోట (తడ), జూలై 18 ప్రభాతవార్త
భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శ్రీహరికోట నుంచి ఈ నెల 14న ప్రయోగించిన చంద్రయాన్-3 ఉపగ్రహం జాబిలి కక్ష్యకు మరింత చేరువ అవుతోంది. మంగళవారం మధ్యాహ్నం ఈ ఉపగ్రహం కక్ష్యను శాస్త్రవేత్తలు భూకేంద్రాల నుంచి మూడోసారి పెంచారు. చంద్రయాన్-3కి సంబంధించి ఇప్పటికే రెండు ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేశారు. తాజాగా మూడోసారి జరిగిన రైజింగ్ ఆపరేషన్ విజయవంతం కావడంతో ప్రస్తుతం భూమికి దగ్గర దూరం 224, భూమికి ఎక్కువ దూరం 51,568 కిలోమీటర్ల కక్ష్యలో పరిభ్రమిస్తోంది. ఉపగ్రహ కక్ష్య పెంపు కార్యక్రమాల అనంతరం చంద్రయాన్-3 భూమి చుట్టూ తిర గడం పూర్తి చేసి చంద్రుని కక్ష్యకు వెళుతుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయం సమీపంలో ఉన్న ఇస్ట్రాక్ కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు ఈ ఉపగ్రహాన్ని నియంత్రిస్తున్నారు. అంతా సజావుగా జరిగితే ఆగస్టు 23న సాయంత్రం చంద్రయాన్-3లోని ల్యాండర్ జాబిలిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగాల్సి ఉంది.

## దేశమ్మ దేవాలయంలో ఆడిపూజలు ప్రారంభం



నగరి, జూలై 18 ప్రభాతవార్త:
నేత్ర ప్రధాత దేశమ్మ దేవాలయంలో ప్రతి ఏడాది ఎంతో వైభవంగా జరిగే ఆడినెల పూజలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆడి పూజలను పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక అలంకారం చేసి భక్తుల దర్శనార్థం ఉంచారు. ఆడి మంగళవారం అమ్మవారికి విశిష్టం కావడంతో భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయానికి పాల్గొన్న భక్తులు పొంగళ్లు పెట్టి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం ముందు అమ్మవారి పాదుకల వద్ద పొంగళ్లు ఉంచి పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులను నియంత్రించడానికి ప్రత్యేక ఏర్పాటు చేసి భక్తులు అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థం కళ్ళలో చల్లుకున్నారు. ఆలయం వద్ద పలువురు భక్తులు స్వచ్ఛందంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ వేణుబాబు, ఈవో మునికృష్ణయ్య, ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# అన్ని రకాల క్యాన్సర్లకు స్విమ్స్‌లో అత్యుత్తమ చికిత్స

**ప్రపంచంలోనే తొలిసారి తిరుపతి జిల్లాలో సామూహిక క్యాన్సర్ స్క్రీనింగ్**
**క్యాన్సర్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం -టిటిడి ఇఒ ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి**



తిరుపతిటౌన్, జులై 18ప్రభాతవార్త:
భాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ (క్యాన్సర్ ఆస్పత్రి)లో అన్ని రకాల క్యాన్సర్లకు అత్యుత్తమ వైద్యచికిత్సలు అందించే ఏర్పాట్లుచేస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. ముఖ్యంగాతొలిదశలోనే క్యాన్సర్‌వ్యాధి గుర్తింపుకు గ్రామగ్రామాల్లో స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించేలా వైద్యశిబిరాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.ప్రపంచంలోనే తొలిసారి తిరుపతి జిల్లాలో సామూహిక క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి తెలిపారు. తిరుపతిని క్యాన్సర్ రహిత జిల్లాగా ప్రకటిం చేలా పనిచేయాలని కలెక్టర్ కర్తవ్యబోధ చేశారు. క్యాన్సర్ ప్రపం చానికి పెద్దముప్పు కాబోతోందని, జనాభాలో 10శాతం మంది ఈ వ్యాధి బారిన పడుతున్నట్లు చెప్పారు. ప్రపంచంలోనే తొలిసారి తిరు పతి జిల్లాలో ఓ ఇంటింటా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి క్యాన్సర్ వ్యాధి బారిన పడినవారికి తగినవైద్యచికిత్సలు అంది స్తామన్నారు. ఈ కార్యక్రమానికి టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ,ఇఒ ధర్మారెడ్డి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని చెప్పారు. క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారితోబాటు లక్షణాలు లేకుండా కూడా క్యాన్సర్ బారిన పడిన వారిని గుర్తించి తొలిదశలోనే చికిత్సలు అందిం చేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇం దుకు సంబంధించి మాడ్యూల్ తయారుచేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.టాటా క్యాన్సర్ ఆస్పత్రి, స్విమ్స్,జిల్లా అధికార యంత్రాంగంతో చర్చించి ఇందుకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. టిటిడి అందిస్తున్న పింక్ బస్సుల్లో స్పెషలిస్ట్ డాక్టర్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారని, ఏఎన్ఎంలు, వాలంటీర్ల సహాయంతో జిల్లాలో ప్రతి ఒక్కరినీ పింక్ బస్సుదగ్గరకు తీసు కువచ్చి పరీక్షలు చేయించాలన్నారు. రోగిని గుర్తిం చడం నుండి చికిత్స పూర్తయ్యేవరకు అన్ని వివ రాలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తున్నట్లు చెప్పారు.టిటిడిలో ఇటీవల 15వేలమంది మహాళ ఉద్యోగులకు క్యాన్సర్ స్క్రీ నింగ్ పరీక్షలుచేయించామ్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి, టిటిడి జెఇఒ,స్విమ్స్ డైరెక్టర్ సదాభార్గవి, పద్మావతి మహిళ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చరణ్ బిసింగ్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ నాగరాజు, బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ ప్రత్యేక అధికారి డాక్టర్ జయచంద్రారెడ్డి ,తిరుపతి జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీహరి ,స్విమ్స్ రిజిస్ట్రార్ అపర్ణ, జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు, ఎస్వీవైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాడ్యూల్స్ పుస్తకాలను ఆవిష్కరించారు.

## ముగిసిన వీసీల సదస్సు

తిరుపతి (విద్య), జులై 18, ప్రభాతవార్త
హర్యానా గుర్గావ్‌లో ఐఐఎల్ఎం అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉన్నత విద్య జాతీయ మహి విసిల సదస్సు మంగళవారంతో ముగిసింది. ఈ సదస్సుయొక్క ముఖ్య ఉద్దేశం ఉన్నత విద్యలో మహిళా నాయకత్వం అనే అంశం. వీసీలు సమర్థవంతంగా విధి నిర్వహణ నాయకత్వ ఆచరణ యూనివర్సిటీని సమాజాన్ని ముందుకు తీసుకెళ్లటం. మహిళా యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య డి. భారతి ఈ రెండు రోజుల సదస్సుకు హాజరయ్యారు. సదస్సులో రెండో రోజు భాగంగా అంతర్జాతీయ దిశగా నాయకత్వం, మానవత్వ స్థానంలో మహిళా పాత్ర, ఆత్మ నిర్వర్ భారత్ రూపకల్పనలో మహిళా భాగస్వామ్యం వంటి అంశాలపైన పలువురు ఎక్స్పర్ట్స్ డిస్కషన్స్ జరిగింది. ప్రొఫెసర్ భారతి అమెరికా, ఆస్ట్రేలియా అధికార ప్రతినిధులతో చర్చలలో పాల్గొని అవగాహన ఒప్పందాల గురించి చర్చించుకున్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే జగనన్న ధ్యేయం

**రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్‌కె రోజా**



మంత్రి ఆర్‌కె రోజా చేతుల మీదగా భూమిపూజ చేస్తున్న దృశ్యం

నింద్ర,జూలై 18 ప్రభాతవార్త :
పేదల సొంతంటి కల నేరవేర్చడమే జగనన్న ద్యేయం అని రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజా తెలిపారు.బుధవారం మండలంలోని కొప్పేడు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ నగరి నియోజకవర్గంలో ప్రజలు రెండుసార్లు అవకాశము ఇచ్చారని అదే ప్రకారం 2024వ సంవత్సరంలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపించి నన్ను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మీకష్టాలు చూసారని వాటి పరిష్కరించడానికి మొదటి నుంచి పరిష్కరించే విధంగా అనేక సంక్షేమ పథకాలు తీసుకొని వచ్చి ఆదుకుంటావుండారని తెలిపారు.2014వ సంవత్సరంలో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు 600 హామిలు ఇచ్చి ఒక్క వాగ్దానం కూడా అమలుపరచలేదని విమర్శించినారు.వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలలో 98శాతం అమలు పరిచినారని అన్నారు.కొప్పేడులో జగనన్న సురక్ష కార్యక్రమంలో 200 సర్టిఫికేట్‌లను మంత్రి ఆర్‌కె రోజా చేతిల మీదగా అందజేసారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మధుసూదన్‌రెడ్డి,యంపిపి దీపాజలంధర్‌రాజు,తహాశీల్దారు అమరేంద్రబాబు,యంపిడిఓ అరుణ, సింగల్‌విండో చేర్మన్ మునిక్రిష్ణరెడ్డి,గ్రామ సర్పంచ్ రాజేష్,మండల వైకాపా కన్వీనర్ వేణురాజు,వైకాపా రాష్ట్ర యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్,కో ఆప్షన్ మెంబరు అనిల్‌కుమార్, మహేష్,మేరీజయరామ్, బాబురెడ్డి,రాము,విజేష్,దాము,మండల విద్యాశాఖాధికారి శ్రీధర్‌రాజు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన బ్రిటీష్ డిప్యూటి హైకమీషనర్

సత్యవేడు, జూలై 18,ప్రభాతవార్త :
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల బ్రిటీష్ డిప్యూటి హైకమీషనర్ గారెత్‌విన్ ఓవెన్ మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీద్ర సన్నారెడ్డి ఆయనకు సాధర స్వాగతం పలికి, ఇక్కడి మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక ప్రగతి, సుస్థిర అభివృద్ధి, హరితహిత చర్యలు, వ్యాపారానుకూల వాతావరణం గురించి వివరించారు. అలాగే శ్రీసిటీలో వివిధ రంగాఫాలల్లో పెట్టుబడి అవకాశాలు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆర్థిక ప్రోత్సాహకాలు, ఇతర ప్రయోజనాలను గురించి తెలియజేశారు. గారెత్‌విన్ ఓవెన్‌తో చర్చల సందర్భంగా రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ, భారతదేశం యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య ఉన్న బలమైన చారిత్రక సంబంధాలతో ఇరుదేశాలు ఆర్థిక భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నాయన్నారు. శ్రీసిటీలో విభిన్న రంగాలకు చెందిన ఎనిమిది ప్రముఖ బ్రిటీష్ కంపెనీలు ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. బ్రిటీష్ డిప్యూటి హైకమీషనర్ పర్యటనను తాము గౌరవప్రధంగా భావిస్తున్నట్లు రవీంద్రసన్నారెడ్డి వ్యాఖ్యానించారు. ప్రోత్సాహకరంగా ఉన్న ఆయన పరిశీలనలు యుకె నుండి శ్రీసిటీకి మరిన్ని వ్యాపార పెట్టుబడులకు మార్గం సుగమం కాగలదని అభిప్రాయపడ్డారు. కేవలం 15ఏళ్ళలో మంచి పారిశ్రామిక అభివృద్ధి సాధించడంతో పాటు పలు యుకె కంపెనీలు ఇక్కడ ఏర్పాటు కావడం అద్భుతమని గారెత్‌విన్ ఓవెన్ ప్రశంసించారు. త్వరలో వివిధ రంగాలకు చెందిన మరిన్ని బ్రిటీష్ కంపెనీలు ఇక్కడకు తరలివస్తాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పర్యటనలో భాగంగా పలు పరిశ్రమలను సందర్శించిన ఆయన బెర్జిన్ పైప్స్ పరిశ్రమలో 350 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ప్రారంభించారు. క్రియా యూనివర్శిటినీ సందర్శించి అక్కడ అధ్యాపకులు, విద్యార్థులతో మాట్లాడారు. శ్రీసిటీలోని యుకెకు చెందిన పరిశ్రమల సిఈఓలతో సమావేశమై ఇక్కడ ఫ్లాంట్ ఏర్పాటు వలన కలిగిన ప్రయోజనాలపై వారి అభిప్రాయాలను అడిగితెలుసుకున్నారు.



బెర్జీన్ పైప్స్ పరిశ్రమలో సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను బ్రిటీష్ డిప్యూటి హైకమిషనర్ ప్రారంభిస్తున్న దృశ్యం

## సిఎం జగన్‌రెడ్డికి ఓటమి భయం

– తెదేపా పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా



కుప్పం(రామకుప్పం), జూలై 18 ప్రభాతవార్త

సిఎం జగన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని అందుకే భారీగా తెలుగుదేశం పార్టీ మద్దతుదారుల ఓట్లను తొలగిస్తున్నారని కుప్పం టిడిపి పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. మంగళవారం రామకుప్పంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. ప్రతి నియోజకవర్గంలో బడుగు,బలహీన వర్గాలు, మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయన్నారు. ప్రశ్నించేవారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. నిత్యావసరాల ధరలు పెరిగాయని దీంతో పేదలు తిండి తినలేని పరిస్థితి నెలకొందన్నారు. బిఎల్‌ఓలు దొంగ ఓట్లపై దృష్టి పెట్టాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, రామకుప్పం మండల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల పరిశీలన చేయాలి

– ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్



శాంతిపురం, జూలై 18 ప్రభాతవార్త

తెదేపా నేతలు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల పరిశీలన చేయాలని ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు కోరారు. మంగళవారం శాంతిపురంలో జరిగిన సమగ్ర శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. కొన్నిచోట్ల తెదేపా మద్దతుదారుల ఓట్లు తొలగించారని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని తమ ఓట్లు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలన చేసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలోను ఓటర్ల పరిశీలనలో పాల్గొని ఏదేని ఓట్లు తొలగించి ఉంటే వెంటనే నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, నేతలు విశ్వనాథనాయుడు, జనార్ధనరెడ్డి, ఉదయ్‌కుమార్, త్రిలోక్, సత్యేంద్రశేఖర్, ఉయ్యాలజయరాంరెడ్డి, మణి,రమేష్,కేశవులు, నాగరాజు, సింగిరి శ్రీనివాసులు, అనసూయ, సుగుణమ్మ, చంద్రకళ పాల్గొన్నారు.

## నేటినుంచి శాంతిపురంలో మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

శాంతిపురం, జూలై 18 ప్రభాతవార్త

శాంతిపురం మండలంలో ఈనెల19,20 తేదీల్లో రాష్ట్ర అటవీ,గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటిస్తారని జడ్పీటిసి శ్రీనివాసులు, ఎంపిపి వసుంధర కోదండరెడ్డి తెలిపారు. బుధవారం సొన్నేగానిపల్లి, ఎంకెపురం, మఠం, దండికుప్పం, కొలమడుగు, శివరాంపురం, కడపల్లి, కర్లగట్ట, మొరసనపల్లి, తుమ్మిశి, అబకలదొడ్డి, నడింపల్లి, చిన్నారిదొడ్డి పంచాయతీల్లో పల్లెబాట కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

## మాజీ ఎంపీపీ జ్ఞానకొండారెడ్డిని సన్మానించిన డిప్యూటీ సీఎం

వెదురుకుప్పం, జూలై 18 ప్రభాతవార్త :



గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వెదురుకుప్పంలో మాజీ ఎంపీపీ జ్ఞానకొండా రెడ్డిని డిప్యూటీ సీఎం నారాయణస్వామి సన్మానించారు. గడప గడప కార్యక్రమంలో భాగంగా జ్ఞానకొండా రెడ్డి ఇంటికి వెళ్ళిన డిప్యూటీ సీఎంను దుశాలువతో ఘనంగా సన్మానించి ఘనంగా ఆహ్వానించి తేనేరు ఇందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన జ్ఞానకొండా రెడ్డిని సన్మానించి మాట్లాడుతూ పార్టీ కార్యాక్రమాల్లో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతంకు పనిచేయాలని వారికి చూచించారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పక్కాగా ఓటర్ల పరిశీలన



పాలసముద్రం, జులై 18 ప్రభాతవార్త:

తెలుగుదేశం మద్దతుదారుల ఓట్లు ఓటర్ల జాబితాలో పక్కాగా వుండేలా ఒకటికి నాలుగు సార్లు పక్కాగా పరిశీలించాలని మండల దేశం ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు, కోశాధికారి వాసునాయుడులు పిలుపునిచ్చారు. మండల దేశం కార్యాలయంలో మంగళవారం ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు అధ్యక్షతన బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్‌ఛార్జీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు బూత్ కన్వీనర్లకు ఆర్‌టిఎస్‌పై అవగాహన కల్పించారు. అలాగే క్షేత్ర స్థాయిలో ఓటర్ల పరిశీలన ఎలా చేసి పక్కాగా ఓట్లను ఓటర్ల జాబితాలో వుండేలా ఎలా చేయాలనే విషయంపై ఆయన బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్‌ఛార్జీలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఐటిడిపి మండల ప్రధాన కార్యదర్శి రంజిత్‌కుమార్ మైటిడిపి యాప్ ద్వారా నియోజకవర్గంలో చురుకుగా పని చేస్తున్నాడని జాతీయ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అభినందన లేఖ ఇవ్వడంపై రంజిత్‌కుమార్‌ను నాయకులు సన్మానించారు. ఈ సమావేశంలో ఆర్‌టిఎస్ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ కె.సంధాని, పార్లమెంటు కార్యదర్శి, యూనిట్ ఇంఛార్జీ ఎం.వాసునాయుడు, యూనిట్ ఇంఛార్జీలు జె.విజయకుమార్, సోమశేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాంబశివన్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆరుళ్‌నాథన్, మండల ఐటిడిపి ప్రధాన కార్యదర్శి రంజిత్‌కుమార్, బూత్ కన్వీనర్లు తంగరాజు, రమేష్, దొరస్వామినాయుడు, ఎలుమలై, పయణి, మణిగండన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆనందమే సిఎం జగన్ లక్ష్యం

– ఎమ్మెల్యే ఎంఎస్ బాబు



బంగారుపాళ్యం, జులై 18 ప్రభాతవార్త:

నిరుపేదల ఆనందమే సిఎం వైఎస్ జగ్మోహన్‌రెడ్డి లక్ష్యమని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు పేర్కొన్నారు. మంగళవారం బంగారుపాళ్యం గ్రామ పంచాయతీలోని గోవర్ధనగిరి, ఊటువంక, ఇందిరమ్మకాలనీ, జికె ఊరు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ప్రతి ఇంటికి వెళ్ళి సిఎం వైఎస్ జగన్ ప్రభుత్వం వల్ల జరిగిన లబ్దిని ప్రజలకు వివరించారు. పాదయాత్రలో పేదలు పడుతున్న కష్టాలను చూసిన సిఎం వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరం వారి కష్టాలు తీర్చడానికి నవరత్నాలు తీసుకువచ్చారన్నారు. ప్రతి పేదవాడికి లబ్ది అందేలా పథకాలను రూపకల్పన చేశారన్నారు. అనంతరం మహాసముద్రం నందు జగనన్న సురక్ష గ్రామ సభలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ ఛైర్మన్ ఎంబి కుమార్‌రాజా, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపిపి అమరావతమ్మ, జడ్పీటిసీ సోమశేఖర్, వైస్ ఎంపిపి శిరీష్‌రెడ్డి, సర్పంచ్‌లు ఉమాదేవి కృష్ణమూర్తి, షర్మిళారెడ్డి, ఉప సర్పంచ్ కామరాజు, ఎంపిడిఓ మధుసూధన్‌రెడ్డి, పిఆర్ ఎఇ గురువారెడ్డి, వైకాపా నాయకులు పరదేశి, దొరస్వామి, ప్రకాష్, మహేంద్ర, జగదీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర మలుపులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు



వార్త ప్రభావం

కుప్పంరూరల్, జూలై 18 ప్రభాతవార్త

కుప్పం పట్టణం 19వవార్డులో ఉన్న ప్రమాదకర మలుపులో కౌన్సిలర్ జిమ్‌దాము మంగళవారం స్పీడ్ బ్రేకర్లు వేయించారు. ఈనెల 10వతేది 'వార్త'లో ప్రమాదకర మలుపు పట్టించుకోండి సామీ అనే కథనం వెలువడిన విషయం విదితమే. దీంతో కౌన్సిలర్ జిమ్‌దాము స్పందించి సిరికల్చర్ కార్యాలయం వద్ద గల ప్రమాదకర మలుపులో రెండు చోట్ల స్పీడ్ బ్రేకర్లు వేయించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## దేవళంపేట యండీయూపై పోలీసులకు ఫిర్యాదు

వెదురుకుప్పం, జూలై 18 ప్రభాతవార్త :

దేవళంపేటలో నిత్యావసర సరుకులు పంపిణీ చేసే యండీయూ దురుసుగా ప్రవర్తించారని అంగన్‌వాడి కార్యకర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటింటికి వాహనంతో వచ్చే సరకులు అందజేసే అతను అంగన్‌వాడి కేంద్రంకు సరుకులు ఇవ్వడంలేదని ప్రశ్నిస్తే తనను పరుషంగా మాట్లాడారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను అంగన్‌వాడి కేంద్రంకు బియ్యం ఇచ్చేది లేదని దిక్కున్న చోట చెప్పుకోవలని చెప్పిన్నట్లు ఆవేదన చెందారు.అతని పై చర్యలు తీసుకోవాలని కోరారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ఊమెన్ చాండీ మృతి కాంగ్రెస్‌కు తీరనిలోటు

కాణిపాకం, జూలై 18 ప్రభాతవార్త:




రాజకీయాల్లో నైతిక విలువలు కలిగిన వ్యక్తి కేరళ మాజీ సీఎం, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఊమెన్ చాండీ మృతి కాంగ్రెస్‌పార్టీకి తీరనిలోట్లు అని ఏపీసీసీ డెలిగేట్ సభ్యుడు ఏపీ పరదేశి అన్నారు. కాణిపాకంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఊమెన్‌చాండీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా రాజకీయాలలో వున్న ఆయన 12 సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు సీఎంగా, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా, వర్కింగ్ కమిటీ సభ్యులుగా ప్రజలకు, పార్టీకి ఎనలేని సేవలు అందించారని పరదేశి కొనియాడారు. చాండీ మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు.

## బండపల్లె వద్ద గంజాయి స్వాధీనం: ఇద్దరు అరెస్ట్



పూతలపట్టు, జూలై 18 ప్రభాతవార్త:

మండలంలోని బండపల్లె వద్ద మంగళవారం ఇద్దరు వ్యక్తుల నుండి 1.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. వివరాలివు న్నాయి. పూతలపట్టు పోలీసులు మంగళవారం బండపల్లె వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా వుండడంతో వారు ప్రయాణిస్తున్న వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 1.5 కిలోల గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారించగా నిందితులు వెంకటేష్, మోహన్‌బాబులుగా గుర్తించినట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని నిందతులను రిమాండుకు తరలించినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈదాడుల్లో పూతలపట్టు పోలీసులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలు తీర్చేందుకే జగనన్న సురక్ష

–ఎమ్మెల్యే వెంకటేగౌడ




పెద్దపంజాణి జూలై 18 ప్రభాతవార్త :

ప్రజలకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లను ప్రభుత్వం తరపున అందించేందుకే ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పలమనేరు ఎమ్మెల్యే డా॥ఎన్.వెంకటేగౌడ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని లింగాపురం సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం జగనన్న ప్రజల వద్దకే పాలన దిశగా జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అర్హత ఉండి ఎవరికైనా ప్రభుత్వ పథకాలు అందకపోతే అటువంటివారు తమ దృష్టికితీసుకవస్తే పథాకాలు అందేలా చర్యలు చేపడతామన్నారు.అదేవిధంగా 11 రకాల ఉచిత సేవలను జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పొందవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎన్.రెడ్డెప్ప,జెడ్పీటీసీ సుష్మాకీర్తి,పీఏసిఎస్ చైర్మన్ సంపల్లి బాబురెడ్డి,మండల కన్వీనర్ బాగారెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రహ్లాద,ఏఎంసి డైరక్టర్ సురేష్,సర్పంచులు హరినాథ్,అఖిలాజాఫర్,స్వర్ణలత, రవికుమార్,వైకాప జిల్లా కార్యదర్శిఎ.తమ్మిరెడ్డి,రహంతుల్లా,వైకాపా నేతలు అమర్నాథ్ రెడ్డి,రమణారెడ్డి, రాజారెడ్డి,మండలస్థాయి అధికారులు,గృహసారథులు, పంచాయతీ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## వెన్ను విరిచిన వాన

కోట, జులై 18 ప్రభాతవార్త

ఆరుగాలం కష్ట పడి పండించిన పంట చేతికొచ్చే దశలో ఆకాల వర్షం కర్షకులను కోలుకోలేని దెబ్బతీసింది మామిడి, జామ పండ్లు, మిర్చి, వేరు శేనగ రైతులకు అపార నష్టం వాటిల్లింది. మండలంలోని చెందోడు గ్రామంలో యువ రైతు తురక నాగేంద్ర ఆరుగాలం కష్ట పడి రాత్రినక,పగలనక పెట్టుబడి పెట్టి వేసిన వేరుశేనగ పంట వర్షానికి దెబ్బతింది. ఆయనకు అనుకొని నష్టం జరిగింది. ఇంకా వర్షాలు పడుతాయోనని కర్షకులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.

## రీసర్వేపై అధికారులతో జెసీ సమీక్ష



కోట, జులై 18 ప్రభాతవార్త

కోట తహిశీల్దార్ కార్యాలయాంలో మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ బాలజీ రీసర్వే పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.రీసర్వే ఏంత మేర జరిగిందా ? ఇంకా ఏన్ని గ్రామాల్లో రీ సర్వే జరగాల్సి ఉంది అనే దానిపై సర్వేర్లుతో మాట్లాడారు. అన్ని వివరాలను తహిశీల్దార్ పద్మావతి జెసికి వివరించారు.సర్వే పూర్తి అయినా గ్రామాల్లో పోలం హద్దుల వద్ద రాళ్లు నాటి కార్యక్రమాన్ని కూడా వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## అత్యంత శక్తిమంతమైన ఆయుధం విద్య

కోట,జులై 18 ప్రభాతవార్త

ప్రపంచంలో అత్యంత శకిమంతమైన ఆయుధం విద్య అని మండల విద్యాశాఖకారిణి శైలజ అన్నారు.మంగళవారం మండలంలోని ఆమె తిన్నెలపూడి, గూడలి యూపి పాఠశాలలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతోనే ఆలోచనలకు ఒక ఆకృతి వస్తుందని ఆలోచనపైనే ఉజ్వల భవిష్యత్తు ధారపడి ఉంటుందన్నారు. అబ్దుల్ కలాం చెప్పినట్లు ప్రతి విద్యార్ధి పెద్ద కలల కనాలి.వాటిని సాకారం చేసుకోవడానికి సాధన చేయడానికి ఎల్లపుడు దృఢ సంకల్పంతో ఉండాలి. వైపల్యాల నుంచి పాఠాలు నేర్చుకుని వాటిని విజయ సోపానాలుగా మార్చుకోవాలి. సాహసాలు చేయడానికి ఎప్పుడు వెనకాడకూదు.అప్పుడే గొప్ప విజయాలు సిద్ధిస్తాయన్నారు. విజయం అంటే కేవలం వ్యక్తిగతమే కాదు సమాజంలో పక్క వారిని ఉద్ధరించడమే నిజమైన విజయం అన్నారు. అనంతరం ఆమె పలు రికార్డులను పరిశీలించారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్

వాకాడు, జులై 18, ప్రభాతవార్త



మండల కేంద్రమైన వాకాడు తహశీల్దార్ కార్యాల యాన్ని మంగళ వారం జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజీ ఆకస్మికంగా తనిఖీ చేసారు. కార్యాలయం లోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ మండల పరిధిలోని వాలమేడు, బాలిరెడ్డిపాలెం పంచాయితీ పరిధిలోని పొల్లకండ్రిగ చీమలపాడు ఏరియాలో రీ సర్వే జరుగుతున్న విషయాలపై సమార్గంగా తహశీల్దార్ నరసింహారావుని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సూచనల మేరకు పూర్తి స్థాయిలో రి సర్వే ప్రకారం జరగాలని సూచించారు. తహశీల్దార్‌తో రెవెన్యూ సమస్యలపై అప్పటికప్పుడు చర్చించినట్లు తెలిసింది. ఆయన వెంట తహశీల్దార్ నరసింహారావు, రెవిన్ ఇన్స్పెక్టర్ సెల్వరాజ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గుంటలో మట్టి తీయవద్దు - తడకండ్రిగ రైతుల అభ్యంతరం

తడ, జూలై 18 ప్రభాతవార్త

తడ మండలం తడకండ్రిగ పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి పక్కన ఊరగుంటలో సమీపంలోని ఒక హోటల్ వారు మట్టి తీస్తుండగా రైతులు అడ్డుకున్నారు. మంగళవారం ఉదయం తడకండ్రిగ రైతులు తమ గుంటను హోటల్ యాజమాన్యం వారు ఆక్రమిస్తుండటంతో ఆందోళనకు దిగారు. స్థానిక విఠలాయపాలెం రోడ్డు పక్కన ఈ గుంట ఉంది. ఇందులోనే పశువులు నీళ్లు తాగుతాయని రైతులు చెప్పారు. ప్రస్తుతం మట్టి తీసి అనంతరం ఆక్రమించుకోవడానికి హోటల్ యాజమాన్యం ప్రయత్నిస్తోందన్న ఆరోపణలతో రైతులు అడ్డుకున్నారు.

# చిల్లకూరులో భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర

చిల్లకూరు, జులై 18, ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర కార్యక్రమం మంగళవారం గూడూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు కొండేపాటి గంగాప్రసాద్, ఆనంగి నానాజీల ఆధ్వర్యంలో చిల్లకూరులోని జ్యోతి వే బ్రిడ్జి నుండి ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి గూడూరు నియోజకవర్గంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చిల్లకూరులోని మసీదు వద్ద పాల బూత్ సెంటర్, అరుంధతి వాడ, హరిజనవాడలోని గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి మాట్లాడడం జరిగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. భోజన విరామం అనంతరం మిక్స్‌డ్ కాలనీ వద్ద మహిళలతో మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ హయాంలో వైసిపి ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల తేడాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం శంకర గిరిజన కాలనీలో రచ్చబండ కార్యక్రమం నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. ముందుగా శంకర గిరిజన కాలనీలోకి ప్రవేశించడంతో నాయకులు బాణాసంచాల నడుమ సాగుతూ కోదండరామస్వామిని దర్శించుకోవడం జరిగింది. అనంతరం



మహిళలు కోలాటాలతో భారీ స్వాగతం పలికారు. ముందుగా రాకేష్ టీమ్ వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు సమాన హక్కులు కల్పించింది దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని అన్నారు. అదే విధంగా రాష్ట్రంలో పెంచన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, కాలనీలు కట్టించడం జరిగిందని అన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా నిధులు అందించడం జరుగుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్న నిత్యవసర ధరలు, విద్యుత్ చార్జీలు, గ్యాస్ సిలెండర్లు విపరీతంగా పెరగడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వానికి 2024లో ఓటు ద్వారానే సరైన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్రి ఒంగోలులో ప్రారంభమై ఐదు జోనుల్లో పర్యటించి 24వ రోజు చిల్లకూరులో ముగించడం జరిగిందన్నారు. లోకేష్ యాత్రకు, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. 2024 ఎన్నికల్లో గూడూరు ఎమ్మెల్యేగా పాశం సునీల్ కుమార్‌ను, తిరుపతి ఎంపి పనబాక లక్ష్మిని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును గెలుపించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పనబాక లక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు పాశం సునీల్ కుమార్, పరసా వెంకటరత్నం ఎస్‌సివి నాయుడుతో పాటు తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహయాదవ్, రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, చక్రాల ఉషా, మత్తం శ్రావణి, గూడూరు నియోజకవర్గ ఆరు మండలాల అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, గణపతి కిషోర్ నాయుడు,ఉచ్చూరు వెంకటేశులు రెడ్డి, దువ్వూరు మధుసూధన్ రెడ్డి, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, మద్దాల సర్వోత్తమ రెడ్డి, నాయకులు చిల్లకూరుపట్టాభిరామిరెడ్డి,నెల్లూరురామూర్తి,కొండారెడ్డి రామచంద్రారెడ్డి, నెల్లూరు రామమూర్తి, గుండాల శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుప సామాన్ల అంగడి దగ్ధం



చిల్లకూరు, జులై 18, ప్రభాతవార్త

చిల్లకూరు తహశీల్దార్ కార్యాలయం సమీపంలో చిల్లకూరు గ్రామానికి చెందిన యదనపర్తి మురళీధర్ రెడ్డికి చెందిన పాత ప్లాస్టిక్, ఇనుప సామాన్లు అంగడి మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఒక్కసారిగా అగ్నికి ఆహుతైయింది. ఈ సమాచారం అందుకున్న గూడూరు అగ్నిమాపక సిబ్బంది యంత్రం సహాయంతో మంటలను అదుపు చేయడం కష్టంగా మారింది. మరో అగ్నిమాపక యంత్రం వచ్చి మంటలను అదుపు చేయడం జరిగింది. అప్పటికే సుమారుగా 10 లక్షల రూపాయిలు ఆస్థి నష్టం ఉంటుందని మురళీరెడ్డి తెలిపారు. ప్రభుత్వం వారు నష్టపరిహారం అందించాలని చిల్లకూరు తహశీల్దార్ కె. శ్రీనివాసులుకు వినతి పత్రం సమర్పించారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఆర్ఐ రమ్యస్వాతి, రెవెన్యూ సిబ్బంది దగ్గరుండి పరిశీలించారు.

## ఆగస్టు 21న అమ్మవారి బాలాలయ మహోత్సవం

చంద్రగిరి, జూలై 18 ప్రభాతవార్త:



చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి ఆలయంలో ఆగస్టు 21న బాలాలయ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. స్థానిక అమ్మవారి ఆలయంలో జరిగిన పాలక మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహకారంతో టిటిడి ద్వారా అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం, దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ద్వారా ప్రహరీ నిర్మాణం, దేవతా కళ్యాణ మండపం, ఆర్వేటి మండపం నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆగస్టు 21న సోమవారం వేకువజామున 3.55 గంటలకు అమ్మవారి ఆలయ బాలాలయ మహోత్సవం నిర్వహించడం ద్వారా పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఆలయ ఈఓ పుట్టా రామకృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకం వల్ల ఎంతో మేలు - తడ ఎంపిపి

తడ, జూలై 18 ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది లబ్ధి పొందుతున్నారని తడ మండల పరిషత్ అధ్యక్షుడు కొళవి రఘురెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండలంలోని మాంబట్టు, రామాపురంలలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. మాంబట్టు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపితో పాటు ఎంపిడిఓ ఆమోస్‌బాబు, డిప్యూటి తహశీల్దార్ శరత్, వెండ్లూరుపాడు, మాంబట్టు సర్పంచులు సిహెచ్ మునిరత్నంరెడ్డి, రమణయ్య, ఎంపిటిసి వి.శ్రీపతి, కామిరెడ్డి నందారెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. రామాపురంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం తహశీల్దార్ జయజయరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇక్కడ ఎంపిపి రఘుతో పాటు జెసిఎస్ కన్వీనర్ ఆర్‌కె సుందరం, ఎంపిటిసి సుధాకర్, పలువురు అధికారులు పాల్గొన్నారు. టిడిపికి చెందిన సర్పంచ్ టికె శ్రీనివాసన్ కార్యక్రమం మొదట్లో అధికారులను సన్మానించి వెళ్లిపోయారు.

## సమగ్ర వ్యవసాయ విధానం ద్వారా రైతుకు అదనపు ఆదాయం



రేణిగుంట, జూలై 18 ప్రభాతవార్త:

రైతులు వ్యవసాయంపైనే ఆధారపడకుండా వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి సారిస్తే అదనపు ఆదాయం పొందడానికి వీలవుతుందని తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయం, విస్తరణ సంచాలకులు డా.జి.వెంకట నాయుడు అన్నారు. రేణిగుంట మండలం చైతన్య పురం రాస్ కృషి విజ్ఞాన కేంద్రం నిర్వహిస్తున్న సాంకేతిక విజ్ఞాన దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం 3వ రోజు షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక కింద రైతు విజ్ఞాన యాత్ర నిర్వహించి షెడ్యూల్ కులాల రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేవీకే హెడ్ డా. ఎస్.శ్రీనివాసులు కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కేవీకే చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. విస్తరణ సంచాలకుల జి.వెంకట నాయుడు మాట్లాడుతూ చిత్తూరు, తిరుపతి జిల్లాలో పాడి పశువుల సంఖ్య, పాల సేకరణ కేంద్రాలు, డెయిరీలు అధికంగా ఉన్నందున రైతులు వ్యవసాయంతో పాటు పాడి పశువులు, గొర్రెలు, మేకలు, పెరటి కోళ్ళ పెంపకం చేపడితే అదనపు ఆదాయం పొందవచ్చని గ్రామీణ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితఏ సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కేవీకే తయారు చేసిన రాగి సజ్జలతో విలువ ఆధారిత ఉత్పత్తులు, మిరపలో నల్ల తామర నివారణకు సమగ్ర సస్య రక్షణ ప్రచురణలను అతిథులు చేతుల మీదుగా విడుదల చేసి షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక ద్వారా రైతులకు బ్యాటరీ స్ప్రేయర్‌లను పంపిణీ చేశారు. రైతులు కేవీకే ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శన కేవీకేలోని వివిధ ప్రదర్శనా క్షేత్రాలను సందర్శించారు. తిరుపతి శ్రీ పశు వైద్య విశ్వ విద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ జి.వెంకటనాయుడు, ఎస్.శ్రీనివాసులు రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, సీనియర్ శాస్త్రవేత్త హెడ్ శ్రీనివాసరావు, కేవీకే శాస్త్రవేత్తలు డా. శ్రీలత, పద్మజ, సుధాకర్, దివ్య, రాముకుమార్, అనూష, వివిధ ఇన్‌ఫుట్ కంపెనీల ప్రతినిధులు, 78 మంది రైతులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో కల్వకుర్తి ఎంఎల్ఏ



శ్రీకాళహస్తి,జూలై 18 ప్రభాతవార్త

వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి మంగళవారం కల్వకుర్తి శాసనసభ్యుడు జయపాల్‌యాదవ్ హాజరయ్యారు. ఆయన కుటుంబసభ్యులతో రాగా వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.వారికి స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనాలు చేయించారు.తరువాత గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ఆశీర్వదించారు.వారికి టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్,సతీష్‌మాలిక్, సుదర్శనం రెడ్డిలు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## నిత్యాన్న ప్రసాదానికి విరాళం

శ్రీకాళహస్తి,జూలై 18 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే నిత్యాన్న ప్రసాదానికి భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. ఈ నేపధ్యంలో మంగళవారం నెల్లూరు వాస్తవ్యులు ఇక్కడ భోజనం చేసి సంతృప్తి చెంది తాము విరాళం అందించాలని కోరారు.వెంటనే సూపరింటెండెంట్ విజయసారధి ఏర్పాట్లు చేసారు. నెల్లూరుకు చెందిన చేజర్ల కొండారెడ్డి దంపతులు స్వామి అమ్మవార్లను దర్శించుకొని రూ.50వేల విరాళాన్ని అందజేసారు. ఈకార్యక్రమాల్లో పర్యవేక్షకులు విజయసారధి, పిఆర్ఓ నాగభూషణం నాయక్ ఆలయాధికారులు పాల్గొన్నారు.

## హిందీ పరీక్షలలో సత్తాచాటిన ఊరందూరు విద్యార్థులు

శ్రీకాళహస్తి, జూలై 18 ప్రభాతవార్త



ఈఏడాది ఫిబ్రవరి నెలలో రాష్ట్ర హిందీ ప్రచార సభ నిర్వహించిన నాగరీబోద్, ప్రవేశ, ప్రధమ, మధ్యమ, ఉత్తమ, విశారద, భూషణ్, విద్వాన్ పరీక్షల ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయిన ఇందులో ఊరందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. హిందీ పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి తెలిపారున. పరీక్ష రాసిన 42మంది విద్యార్థులు శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని మద్యమ రాసిన పదిమంది విద్యార్థుల్లో 5మంది 95మార్కులు సాధించారన్నారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభలో హెచ్ఎం రాజకుమారి మాట్లాడుతూ విద్యపట్ల విద్యార్థులు ఆసక్తిని పెంచుకోవాలని ఇలాగే అన్ని పరీక్షల్లో తమ సత్తా చాటాలని విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. విద్యార్థులు జాతీయ భాష హిందీ పట్ల మక్కువ పెరిగేలా చూసి వారిని తీర్చిదిద్దిన హిందీ ఉపాధ్యాయులు మల్లికార్జునను అభినందించారు. కార్యక్రమంలో ఇతర ఉపాధ్యాయులు సురేష్, శాంతి, రమేష్‌బాబు, మురళీ, శ్రీనివాసులు, రజియా, సుమతి, ఇతర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి!

డివైయస్‌పి

శ్రీకాళహస్తి,జూలై 18 ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'జగనన్న సురక్ష' ను సద్వినియోగం చేసుకోవాలని డివైయస్‌పి బీమారావు పిలుపు నిచ్చారు. మంగళవారం 10,11,26,27 వార్డులకు సంబంధించిన ప్రజలకు జగనన్న సురక్ష కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.జగనన్న సురక్ష కార్యక్రమాల్లో 11 రకాల సర్టిఫికేట్లు ఉచితంగా అందించటం శుభపరిణామం అన్నారు.ఇలాంటి అవకాశాలు ఎప్పుడూ రావన్నారు.ఈ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది, వాలంటీర్లను అభినందించారు.ఈ కార్యక్రమాల్లో ఇన్‌చార్జి మల్లికార్జున్ గౌడ్, ఎస్ఐ తిమ్మయ్య,ఇన్‌చార్జి కమిషనర్ ఉమామహేశ్వరరావు, కన్వీనర్లు అయూబ్‌ఖాన్, హరి,లలితమ్మ, మధు అనే చిన్నా, దేవారెడ్డి, రోజా,మున్సిపల్ డిఇఇ లలిత, మధుసూధన,శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్సెపెక్టర్లు బాలచంద్రయాదవ్,రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణపోషణ కిట్లు పంపిణి

ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్),జూలై 18 ప్రభాతవార్త



ఏర్పేడు మండలం ఎండి పుత్తూరు పంచాయతీ అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు మంగళవారం వైయస్ఆర్ సంపూర్ణపోషణ కిట్లను పంపిణి చేసారు.ఈ కార్యక్రమాలు గ్రామ సర్పంచ్ మోహనప్రియ అందించారు.ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలను ఆదుకొనుటకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటికి ఆర్థిక వెసులుబాట్లు కల్పిస్తున్నారని వివరించారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.గర్భిణులు, బాలింతలు నిత్యం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పిలుపు నిచ్చారు.అంగన్‌వాడి టీచర్ విమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు తొలగింపు

తొట్టంబేడు, జూలై 18 ప్రభాతవార్త



మండలంలోని శివనాధపురం రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 149లో 1.70 ఎకరాలు, సర్వే నంబర్ 149/2లో 5 ఎకరాలు నోషనల్‌భూమిగా ఉంది. అయితే ఇటీవల ఈభూములపై ఓ నాయకుని కన్నుపడడంతో ఇక్కడ దర్జాగా ప్లాట్లు వేసేశారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ నాయకులు సెల్ఫీఛాలెంజ్ తీసుకుని ఆక్రమణలు చూపడంతో ఇక్కడ ప్లాట్లు వేసిన విషయం తెలుసుకున్న తహశీల్దార్ యర్రంరెడ్డిసుధీర్‌రెడ్డి , వీఆర్ఓ తమ సిబ్బందితో వెళ్ళి ప్లాట్లలో ఉన్న సరిహద్దురాళ్ళను తొలగించారు. అయితే ఈభూముల్లో ఎవరైనా ప్రవేశిస్తే చట్టపరంగా చర్యలుతీసుకుంటామన్నారు. తొట్టంబేడులో అక్రమణదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆక్రమణల తొలగింపులో సచివాలయ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బోనుపల్లెలో వాటర్‌ప్లాంటు ప్రజలు స్వాధీనం

.తొట్టంబేడు, జూలై 17 ప్రభాతవార్త



మండలంలోని బోనుపల్లెలో గతంలో ఇతరుల ఆదీనంలో ఉన్న వాటర్‌ప్లాంటును మంగళవారం తహశీల్దార్ సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్వాధీనం చేశారు. తెలుగుదేశం హయాంలో బోనుపల్లెలో దాతల సాయంతో వాటర్‌ప్లాంటు ఏర్పాటుచేశారు. నీటికోసం ఏటి పోరంబోకులో దాతల సాయంతో గ్రామస్తులు బోరు వేసుకున్నారు.ఈ సర్వీసును పంచాయతీ కార్యదర్శి పేరుపై ఉంది. ఈ వాటర్‌ప్లాంట్‌ను ఎన్టీఆర్ సుజల స్రవంతి అని నామకరణం చేశారు. అయితే సర్పంచ్ పదవీకాలం ముగిసినా ఆయన వాటర్‌ప్లాంటును నామినేటెడ్ సర్పంచ్ స్వాధీనం చేయకుండా తమ స్వాధీనంలోనే ఉంచుకున్నారు. దీంతో ప్రజలు తాగునీటికి అనేక ఇబ్బందులు పడుతుండగా ఈవిషయమై పిర్యాదులు అందడంతో తహశీల్దార్ గ్రామానికి చేరుకుని తమ సిబ్బందితో బోనుపల్లెకు వెళ్ళి ఇరువర్గాలతో చర్చించి వాటర్ ప్లాంటును పంచాయతీకి స్వాధీనం చేశారు. దీంతో ప్రజలు తహశీల్దార్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## చెరసాలలో మగ్గుతున్న దళిత బిడ్డల సంగతేంటి?

.శ్రీకాళహస్తి, జూలై 18 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బొమ్మలను తగులబెట్టి నిరసన తెలిపే క్రమంలో పోలీసు కేసులకు గురైన జనసేన కాపు కార్యకర్తలకే ఆపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ కాపు కాస్తారా? అంటూ ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తిరవి ప్రశ్నించారు. మరి అదేఘటనలో జైలుపాలైన వరదయ్య పాళెం మండలం దళితబిడ్డల పరిస్థితేంటని సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీరు వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేఖంగా వైసిపి శ్రేణులు జనసేన దిష్టిబొమ్మలను తగులబెట్టడాన్ని నిరసిస్తూ జనసేనులు కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌దిష్టిబొమ్మలను తగులబెట్టే ప్రయత్నం చేశారని తెలిపారు. ఈనిరసన కార్యక్రమంలో ఎక్కువ మంది యువతే పాల్గొన్నారని గుర్తుచేశారు. ఏడుగురు దళిత యువకులపై పోలీసులు నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టి రిమాండ్ నిమిత్తం సత్యవేడు సబ్‌జైలుకు తరలించాని ఆవేదన వ్యక్తం చేశారు. వీరిలో చదువుకున్న వారు కూడా ఉన్నారని రిమాండ్‌లో ఉన్న కారణంగా పరీక్షలకు దూరం కావాల్సి వచ్చిందన్నారు. శ్రీకాళహస్తిలో జనసేన కార్యకర్త సాయి కాపు నేత కావడంతోనే పవన్ పట్టించు కున్నాడని వరదయ్యపాళెం ఘటనలోని వారంతా దళితులు కావడంతోనే విస్మరించారని మండిపడ్డారు. కులమతాలకుఅతీతంగాజనసేనపార్టీ ఆవిర్భావం జరిగిందనిగొప్పలుచెప్పుకుంటున్నపార్టీ నేతలు దళితులకిచ్చే గౌరవం ఇదేనా అంటూ ప్రశ్నించారు. కార్యక్రమంలో పలువురు ఎఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ఆప్షన్ 3 కేటగిరి కింద గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి: కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, జూలై 18, ప్రభాతవార్త

ఆప్షన్ 3 కేటగిరి కింద కాంట్రాక్టర్లచే జిల్లాలో నిర్మితమవుతున్న ఇళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మన తిరుపతి జిల్లా హౌసింగ్ ప్రత్యేక అధికారి రామచంద్ర రెడ్డితో కలిసి జిల్లాలోని గృహ నిర్మాణ ఈఈలు, డిఈలు, ఏఈల పని తీరు సమీక్షిస్తూ ఆప్షన్ 3 కేటగిరి కింద కాంట్రాక్టర్లచే జిల్లాలో నిర్మితమవుతున్న ఇళ్లను వేగవంతం చేయాలని స్టేజి వారీగా మార్పు పురోగతి ఉండాలని, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో అంది పుచ్చుకోవాలి అని, ఈ సంవత్సరం 2023 డిసెంబర్ చివరి నాటికి జిల్లా గృహ నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని అధికారులకు హితవు పలికారు. కాంట్రాక్టర్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవర్నాలు పేదలందరికీ ఇల్లు బృహత్తర కార్యక్రమానికి సహకరించి నిర్మాణాలు వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని కోరారు.

## టైలరింగ్‌తో మహిళలు స్వయం ఉపాధి

-టైలరింగ్ శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు సర్టిఫికేట్స్ అందజేత

తిరుపతిరూరల్, జూలై18 ప్రభాతవార్త:



టైలరింగ్‌తో మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చునని తిరుపతిరూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. సి.యం.ఆర్. శిక్షణా కేంద్రంలో ఉచిత టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఎంపిపి మోహిత్‌రెడ్డి సర్టిఫికేట్స్ అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాట్లాడుతూ టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలు కుట్టుమిషన్ ఆర్థిక స్వాలంబన పొందవచ్చునని తెలిపారు. ఎవరి మీద ఆధారపడకుండా కుటుంబానికి కావాల్సి ఆధాయాన్ని కుట్టుమిషన్ ద్వారా పొందవచ్చునని తెలిపారు. ఈ సర్టిఫికేట్ ద్వారా జగనన్న చేయూత ద్వారా మహిళలు ఏడాదికి రూ.10వేల రుపాయాలు పొందవచ్చునని తెలిపారు. మహిళలకు ఎంపవర్మెంట్ క్రియేట్ చేస్తున్న మహర్షి అభ్యుదయ సేవా సంస్థ అధ్యక్షుడు కె.జ్ఞానశేఖర్‌రెడ్డిని అభినందించారు. మాస్ సంస్థ ద్వారా ఎన్నో రకాలుగా సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. మాస్ అధ్యక్షుడు జ్ఞానశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మహర్షి అభ్యుదయ సేవా సంస్థ, సి.యం.ఆర్ సంయూక్తంగా నిర్వహిస్తున్నటువంటి ఈ ఉచిత టైలరింగ్ శిక్షణా కార్యక్రమానికి విశేష ఆదరణ లభించిందని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవిలాల సర్పంచ్ సివి రమణ, పంచాయతీ కార్యదర్శి కరుణశ్రీ, ఎంపిటిసి హరికృష్ణారెడ్డి, లింగేశ్వర్‌నగర్ సర్పంచ్ ముసుగు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల సచివాలయంలో

సేవలను పరిశీలించిన ఎమ్మెల్యే భూమన

తిరుమల,జూలై 18ప్రభాతవార్తప్రతినిధి:



తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తిరుమలవాసుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సచివాలయాన్ని మంగళవారం సాయంత్రం తనిఖీ చేశారు. ఇక్కడ ప్రజలకు అందుతున్న పలు రకాల సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మిషన్ రాయలసీమ ప్రణాళిక కరపత్రాల పంపిణీ

తిరుచానూరు, జూలై 18, ప్రభాతవార్త



తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయితీ యోగిమల్లవరంలో మిషన్ రాయలసీమ ప్రణాళిక కరపత్రాలను తిరుచానూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, తెలుగుయువత ఆధ్వర్యంలో మంగళవారం వ్యాపారస్తులు, యువకులకు మహిళలకు కరపత్రాలను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా తిరుపతి రూరల్ తెలుగు యువత ప్రెసిడెంట్ రావిళ్ళ సురేంద్ర, నియోజకవర్గం తెలుగు యువత ప్రెసిడెంట్ కసుమూరి సురేష్ చౌదరి, నాయకులు మదుశేఖర్, మునిరత్నం, వాసు, పాండు, హరిరామ్, మునికృష్ణ రెడ్డి, సాయి, వెంకటేష్, మునిశేఖర్, రాజశేఖర్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం, వస్త్రదానం

నగరి, జూలై 18 ప్రభాతవార్త:



స్థానిక ఓంశక్తి ఆలయ 37వ వార్షికోత్సవం, 31వ గురుపాదోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఓంశక్తి ఆలయంలో మంగళవారం అభిషేక, అర్చనలు, 1008 పుష్పార్చనలు, పంచముఖ దీపారాధన నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆలయం వద్ద అన్నదానం, వస్త్రదానంతో పాటు జీవనోపాధి లేని కుటుంబాలకు ఆసరాగా చేతి పనిముట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఆదిపరాశక్తి ఆధ్యాత్మిక ప్రచార కమిటీ అధ్యక్షులు టి.గంగాధర్, టీటీడీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్ధసారథి, సూపరింటెండెంట్ రమేష్, ఇన్‌స్పెక్టర్ రమణ, కిషోర్ బాబు, దాతలు, ఉభయ దారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నగరి నారాయణ పాఠశాలలో వన వనమహోత్సవం

నగరి, జూలై 18 ప్రభాతవార్త:



నగరిలోని నారాయణ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమం ప్రిన్సిపాల్ ఎం.కార్తీక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం ఎం.కిషోర్ పాల్గొని మొక్కలు పెంపకం, పరిరక్షణ గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు, మేనేజ్‌మెంట్ వారు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ దాక్షాయణి, సాయికృష్ణ, విజయకుమార్, డీన్ వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## దండు మారెమ్మకు చెవిరెడ్డి సారె

రామచంద్రాపురం, జూలై 18 ప్రభాతవార్త:



కమ్మపల్లి పంచాయతీ, మౌంతువారిపల్లిలో జరుగుతున్న దండు మారెమ్మ జాతరను పురస్కరించుకుని వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మంగళవారం అమ్మవారికి సారెను సమర్పించారు. స్థానిక ఎంపిటిసి రాజేష్, జాతర నిర్వహకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మహిళలు, నాయకులు, కార్యకర్తలు మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ భాణాసంచా పేలుళ్ళతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని ఆలయ పూజారికి సారెను అందించారు. పూజారి అమ్మవారి దర్శన ఏర్పాట్లు గావించి తీర్ధప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏ.వి.బ్రహ్మానందరెడ్డి, జడ్పీటిసి ఢిల్లీరాణి భానుకుమార్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు మహేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసమే వాలంటీర్ వ్యవస్థ

చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

రామచంద్రాపురం, జూలై 18 ప్రభాతవార్త:

ప్రజా సంక్షేమం కోసమే ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వైసిపి చంద్రగిరి నియోజకర్గ ఎంఎల్ఏ అభ్యర్ధి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం గంగిరెడ్డి పల్లిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయనపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు అందించాలనే ఉద్దేశ్యంతో సచివాలయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగే అవసరం లేకుండా వాలంటీర్ ఇంటి వద్దకే వచ్చి వారికి అవసరమైన ధృవ పత్రాలను సంబంధిత అధికారులచే మంజూరు చేయిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏవి బ్రహ్మానందరెడ్డి, సర్పంచ్ భారతి, జడ్పీటిసి ఢిల్లీరాణి భానుకుమార్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, తహశీల్దార్ జి.సి.వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ మహ్మద్‌రఫీ, ఈఓపిఆర్డి దేవిక, ఏపిఎం రాధమ్మ, ఏఓ స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పధకాలు

వైసిపి ఎంఎల్ఏ అభ్యర్ధి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

చంద్రగిరి, జూలై 18 ప్రభాతవార్త:



కుల మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పధకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైసిపి ఎంఎల్ఏ అభ్యర్ధి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రామిరెడ్డిపల్లి, తొండవాడలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పధకం ద్వారా 11 రకాల పౌర సేవలు ఉచితంగా అందించడమే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. దరఖాస్తులు చేసుకున్న రామిరెడ్డిపల్లి 450, తొండవాడలో 650 మందికి తమ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి, జడ్పీటిసి చిల్లకూరి యుగంధర్ రెడ్డి, సర్పంచ్‌లు కొటాల చంద్రశేఖర్ రెడ్డి, మల్లం దీపిక, తహశీల్దార్ శిరీషా, ఎంపిడిఓ రమేష్‌బాబు, డిప్యూటీ తహశీల్దార్ అమృత, ఈఓఆర్డి శశిరేఖ, ఏపిఓ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## కెనడి నగర్ సిసి రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూమన

పాత రోడ్లకు కొత్త కళ తెస్తున్నాము

మేయర్ శిరీష, కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, జూలై 18, ప్రభాతవార్త

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్‌లో నిర్మించిన రోడ్లను తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొనగా, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణ, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, కార్పొరేటరన కోటూరు ఆంజినేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్‌లో కెనడి నగర్ అదే విధంగా ఓల్డ్ తిరుచానూరు రోడ్డు ప్రాంతాల్లో సిసి రోడ్డు, కాలువలు, బిటి రోడ్లను 97 లక్షల రూపాయిలతో నిర్మించడం జరిగిందన్నారు. తిరుపతి నగరంలో చాలా కాలం ముందు వేసిన రోడ్లు పాడైపోయి ఉండడంతో ప్రజలు, స్థానిక కార్పొరేటర్లు కౌన్సిల్ దృష్టికి తీసుకురావడంతో దాదాపు 50 డివిజన్లలో పాడైపోయిన రోడ్ల స్థానంలో కొత్త రోడ్లు నిర్మించి రోడ్లకు ఒక కళ తీసుకురావడం జరుగుతున్నదన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని రోడ్లను ఆధునికరించి త్వరలో ప్రారంభిస్తున్నట్లు మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈ సంజీవ్ కుమార్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ అమరనాథ్ రెడ్డి, మాజీ జడ్పిటిసి వెంకటమునిరెడ్డి, సాకం ప్రభాకర్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## యాదవ కులానికి చెడ్డపేరు తేవొద్దు..

-సుభాష్ యాదవ్‌కు రాజేష్ యాదవ్ హెచ్చరిక

తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 18 ప్రభాతవార్త:



అసలు వాస్తవాలు తెలుసుకోకుండా ఏది పడితే అది మాట్లాడి గౌరవమైన యాదవ కులానికి చెడ్డపేరు తీసుకురావద్దని సుభాష్ యాదవ్‌ను జనసేన నేత రాజేష్ యాదవ్ హెచ్చరించారు.మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో తమ జనసేన జిల్లా కార్యదర్శి కొట్టే సాయిపై అక్కడి సిఐ అంజు యాదవ్ అమానుషంగా దాడి చేసి కొట్టడాన్ని వ్యతిరేకిస్తూ,ఇంకోసారి ఇలాంటి సంఘటన పునరావృతం కాకూడదనే మంచి ఉద్దేశ్యంతో ప్రజాస్వామ్య పద్దతిలో తిరుపతి జిల్లా ఎస్పీకి చట్టబద్ధంగా వినతిపత్రం అందచేశారు.అయితే సుభాష్ అనే వ్యక్తి యాదవ కులాన్ని ఉద్దరించే నాయకుడిలా తప్పు పడుతూ దుర్భాషలాడటం దారుణమన్నారు.గతంలో చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన రామచంద్ర యాదవ్‌పై మంత్రి పెద్దిరెడ్డి అనుచరులు దాడికి పాల్పడితే అప్పుడు నువ్వు ఏ కలుగులో దాక్కున్నావు అంటూ ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులకు తొత్తుగా వ్యవహరిస్తూ మొద్దు నిద్ర పోతున్నావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.తాను తిరుపతిలోనే ఉంటానని,నువ్వు ఎక్కడికి రమ్మంటావో చెప్పు.అక్కడికే వస్తానని చెబుతూ తన మొబైల్ నెంబర్ లైవ్‌లో ఇచ్చారు.తమ పార్టీ గురించి,తమ అధినేత పవన్‌కళ్యాణ్ గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని,లేని పక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని సుభాష్‌కు హెచ్చరికలు జారీ చేశారు.ఈ సమావేశంలో జనసేన పార్టీకి చెందిన ఎస్సీ,ఎస్టీ,బిసి నాయకులు సాయిదేవ్ యాదవ్,బాబ్జి,హరి నాయక్,పవన్,మునస్వామి,రాజేష్ నాయక్,రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

-సిపిఎస్ ఉద్యోగుల అసోసియేషన్ , నూతన కార్యవర్గం

తిరుపతి,జూలై 18ప్రభాతవార్త:



సిపిఎస్ ఉద్యోగుల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. గౌరవ అధ్యక్షుడు పాలెల రామాంజనేయులు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీర్లకిరణ్, ఉమ్మడి చిత్తూరుజిల్లా అధ్యక్షుడు పచ్చర్ల సుధాకర్ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత నిచ్చి పనిచేస్తామని నూతన కార్యవర్గం తెలిపింది. సిపిఎస్ నూతన జిల్లా కార్యవర్గంలో గౌరవ అధ్యక్షుడుగా చీర్లకిరణ్, జిల్లా అధ్యక్షుడుగా వంకీపురం పవన్, అసోసియేట్ అధ్యక్షుడుగా ఎ.మణికంఠ, ప్రధాన కార్యదర్శిగా పివి సుబ్బారెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షురాలుగా జి.రేఖ, అదనపు ప్రధాన కార్యదర్శిగా బి.ధరణీకుమార్, ఆర్థిక కార్యదర్శిగా ఎన్.హేమంత్, రాష్ట్ర కౌన్సిలర్లుగా చీర్లకిరణ్, గంట భరత్, జి.దేవానంద్,టి.శ్రీనాథ్, ఉపాధ్యక్షులుగా సి.సునీల్‌కుమార్, బి.శ్రీహరి, కొప్పెర్ల శివ, టి.యుగంధర్‌రెడ్డి, పూల హరికృష్ణ, జల్లా శివప్రసాద్, సురేష్, ఎండి సలీమ్, జి.పవన్‌కుమార్‌రాజు ,ప్రేమ్‌కుమార్, మహిళ ప్రధాన కార్యదర్శిగా మంజుల, సంయుక్త కార్యదర్శులుగా టిసి రఘువర్మ, జి,విజయలక్ష్మి, జి.నాగరాజు, ఎం.వెంకటేశు, కె.ప్రభాకర్, ముత్తివేలు, విజయకుమార్, టి.జయప్రకాష్ ఉన్నారు.

## ఇది దండయాత్ర కాదు..ధర్మ పోరాట యాత్ర!

-జనసేన పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి

తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 18 ప్రభాతవార్త:



తమ జనసేన పార్టీకి చెందిన జిల్లా కార్యదర్శి కొట్టే సాయిపై శ్రీకాళహస్తి సిఐ అంజు యాదవ్ అన్యాయంగా దాడి చేయడం పట్ల తమ జనసేనాని పవన్‌కళ్యాణ్ ప్రజాస్వామ్య బద్ధంగా ఆమెపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఎస్పీకి వినతిపత్రం సమర్పించారు.దీనికే భుజాలు తడుముకుని దండయాత్ర చేయడానికే పవన్ తిరుపతి వచ్చారని ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపడం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డికి తగదని జనసేన పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి హితవు పలికారు.మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన జనసైనికులు బాబ్జి,రాజేష్ ఆచారి,సాయిదేవ్,మునస్వామి,రుద్ర కిషోర్,పవన్‌కుమార్,సుజిత్ తదితరులతో కలిసి మాట్లాడుతూ అసలు దండయాత్రకు,ధర్మ పోరాట యాత్రకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఎమ్మెల్యే తెలుసుకోవాలన్నారు.మా జనసేనాని సోమవారం ఉదయం రేణిగుంట ఎయిర్ పోర్టులో దిగిన క్షణం నుండి ఎస్పీకి వినతిపత్రం అందచేసి,తిరిగి ఎయిర్ పోర్టుకు వెళ్లేంత వరకు ఎక్కడైనా చిన్న ఇబ్బంది తమ పార్టీ నాయకులు,కార్యకర్తల నుండి ఎదురయ్యిందా అని నిలదీశారు.మా పార్టీకి చెందిన నేతలకు జరిగిన అన్యాయంపై న్యాయబద్ధంగా,చట్టబద్ధంగా న్యాయం కోరితే..దానిని దండయాత్రగా అభివర్ణించడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.

## లబ్దిదారులకు రక్ష జగనన్న సురక్ష

-పేరూరులో 533 సర్టిఫికేట్స్ పంపిణి

తిరుపతిరూరల్, జూలై18 ప్రభాతవార్త:

అర్హత గలిగిన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమ లక్ష్యమని తిరుపతిరూరల్ ఎంపిపి, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ తెలిపారు. మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం పేరూరు గ్రామ పంచాయతీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత ఉండి సంక్షేమ అందని లబ్దిదారులను గుర్తించి సంక్షేమ పథకాలు అందించుటకు రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్న సురక్ష' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఆయా పంచాయతీలలో లబ్దిదారులను గుర్తించుటకు గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు సర్వేలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరూరు సర్పంచ్ దామినేటి కేశవులు,ఉప సర్పంచ్ పరంధామరెడ్డి, ఎంపిటిసి మూలం చంద్రమోహన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## గడప గడపలో చెవిరెడ్డి లక్ష్మీకి అపూర్వ ఆదరణ

తిరుపతిరూరల్, జూలై 18 ప్రభాతవార్త:



చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు తమ కుటుంబంపై ప్రేమ, ఆప్యాయతలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ అన్నారు. మంగళవారం మంగళం పంచాయతీ పరిధిలోని ఎస్‌సిబి కాలనీలో గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమానికి విచ్చేసిన చెవిరెడ్డి లక్ష్మీకి ప్రజల నుండి అపూర్వ ఆదరణ లభించింది. తిరుపతిరూరల్ మాజీ ఎంపిపి, కళలు, సంస్కృతి శాఖ డైరెక్టర్ చిలమంద మునికృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మెన్ చిలమంద హరికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు. చెవిరెడ్డి లక్ష్మీకి అడుగుఅడుగున హారతులు ఇస్తూ, తమ ఇంటి ఆడపడుచులా బొట్టుపెట్టి ఆదరణ చూపారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో చంద్రగిరి ఎమ్మెల్యే తన బిడ్డ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించి, గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షుడు మాధవరెడ్డి, మండల అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, వైకాపా నాయకులు ప్రళయకావేరి నారాయణరెడ్డి, శివశంకర్‌రాజు, లక్ష్మీనారాయణ, అశోక్‌కుమార్‌రెడ్డి, లక్ష్మయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు సంక్షేమ ఫలాలు : డిప్యూటీ సీఎం

వెదురుకుప్పం. జూలై 18 ప్రభాతవార్త :

గడప గడపకు సంక్షేమ ఫలాలు అందజేసే దిశగా జగనన్న పథకాలు రూపొందించడం జరిగిందని, ప్రజలకు అందుతున్న తీరును రాష్ట్ర డిప్యూటీ సీఎం నారాయణస్వామి ప్రశ్నించి తెలుసుకున్నారు. మండలంలోని వెదురుకుప్పం సచివాలయం పరిధిలోని తంగేళ్ళిమిట్ట, వెదురుకుప్పం, ఆదిఆంధ్రవాడ, తూర్పు హరిజనవాడ గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హతకలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి చూడాలన్న ఆశ జగనన్నదని,అందుకే ప్రజల అవసరాలను తెలుసుకుని పథకాల ప్రయోజనాలను అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభ రెడ్డి, ఎంపీపీ బండి నాగరాణి, జడ్పీటిసి సభ్యులు చలం పాళ్యం సుకుమార్, సర్పంచ్ శిల్పా శంకర్, ఎంపీటీసీ పుత్తూరు రాధిక పురంధర్ రెడ్డి, ఎంపీడీవో సుధాకర్‌రావు,తహశీల్దార్ లక్ష్మీనారాయణ, మాజీ జడ్పీటిసి బండి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ జ్ఞానకొండా రెడ్డి, రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, మాజీ పుత్తూరు మార్కెటింగ్ కమిటీ ఉపాధ్యక్షులు మరకాల కుప్పం రామయ్య, మాజీ సర్పంచ్ పేట నీరజారాధాకృష్ణా రెడ్డి, నాయకులు బట్టే సుబ్రమణ్యం, బొజ్జా రెడ్డి, గోవిందన్, వెంకటేష్,మండల విద్యాశాఖాధికారి దామోదరం తదితరులు పాల్గొన్నారు.

## సిఐ అంజూయాదవ్‌పై న్యాయపోరాటం : వినుత



శ్రీకాళహస్తి, జూలై 18 ప్రభాతవార్త : జనసేన కార్యకర్తలకు ఏకష్టమొచ్చినా అధినేత పవన్ కళ్యాణ్ అండగా ఉంటారని కొట్టేసాయి ఘటనలో అది నిరూపితమైందని పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వినుత కోట అన్నారు. మంగళవారం శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వినుత కోట మాట్లాడుతూ జనసేన కార్యకర్త కొట్టేసాయిపై విచక్షణ కోల్పోయి చేయిచేసుకోవడమే కాకుండా రాజ్యాంగ బద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాసిన అర్బన్ సిఐ అంజూయాదవ్‌పై చట్టపరమైన చర్యలుతీసుకునే వరకు న్యాయపోరాటం చేస్తామని ఆమె స్పష్టం చేశారు. జనసేన కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా తనకష్టంగా భావించి తిరుపతికి వచ్చిన అధినేత పవన్‌కళ్యాణ్‌కు ఈసందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. పవన్‌రాక రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జనసేనుల్లో నూతనోత్సాహాన్ని నింపిందని హర్షం వ్యక్తం చేశారు. వైసిపి అరాచకపాలనను ప్రశ్నించే క్రమంలో అక్రమ కేసులకు గురయ్యే కార్యకర్తలకు శ్రీకాళహస్తి ఘటన మనోధైర్యాన్ని ఇస్తుందనిన్నారు. సిఐ అంజూయాదవ్ వ్యక్తి ప్రాథమికస్వేచ్ఛ, నిరసన హక్కును కాలరాసేలా ప్రవర్తించారని మండిపడ్డారు. సిఐపై చర్యలు తీసుకోకుంటే ఉన్నత న్యాయస్థానంలో సవాలు చేస్తామని ఆమెపై చర్యలుతీసుకునే వరకు సాయిపక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కోట.చంద్రబాబు, దండి రాఘవయ్య, మహేష్, శివకుమార్, గోపి, చిరంజీవి, వెంకటరమణ, రవికుమార్‌లు పాల్గొన్నారు.

# అర్హులందరీ సంక్షేమ పథకాలు అందేందుకే జగనన్న సురక్ష



జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్టిఫికెట్లు అందుకుంటున్న లబ్ధిదారులు

తిరుపతి కార్పొరేషన్, జులై 18 ప్రభాతవార్త :రాష్ట్రంలోని పేద ప్రజలకు ఈ నాలుగేండ్లలో ప్రజా పథకాలు ద్వారా 3లక్షల 30వేలు కోట్లు ముఖ్య మంత్రి జగనన్న అందజేసారని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. తిరుపతి నగరంలో జీవకోన, ప్రకాశం రోడ్డు వద్ద మంగళ వారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష క్యాంపులలో సర్టిఫికెట్లను అందజేసే కార్యక్రమంలో తిరుపతి శాసన సభ్యులు భూమన కరుణాకర్‌రెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్‌రెడ్డి, ముద్రనారాయణ, తిరుపతి అర్బన్ తహశీల్దార్ వెంకటరమణ, కార్పొరేటర్లు హాజరై సర్టిఫికెట్లు అందజేసారు. రెండు క్యాంపులలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ పేదల పక్షపాతిగా ముద్రపడ్డ జగనన్నకు మనమందరం అండగా నిలబడాలని ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు తానొస్తే జాబొస్తుందని చెప్పి అధికారంలోకి వచ్చిన ఐదేండ్లలో ఒక్క జాబు కూడా ఇవ్వలేదని, అదే విధంగా జగన్ మోహన్‌రెడ్డి ఎక్కడా తానొస్తే జాబిస్తానని చెప్పకుండానే, అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే సచివాలయ కార్యదర్శులుగా ఒకటిన్నార లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చి, ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రయత్నిస్తున్న మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి మరోసారి అధికారం ఇస్తేనే పేద ప్రజలకు మరింత న్యాయం చేస్తారని ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి డివిజన్లలో వేలాది మంది సర్టిఫికేట్స్ పొందుతున్నారని, వారం దరికి అర్హత మేరకు అన్ని సంక్షేమ పథకాలు అంది స్తామన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర ప్రజల అభివృద్ధిని సమానంగా చూస్తూ ప్రజా పాలన సాగిస్తున్న ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డికి అత్యధికంగా ప్రజలు అండగా వున్నారని, ప్రతి పక్షాలు చేసే కుట్రకు ప్రజలు లొంగవద్దని మేయర్ డాక్టర్ శిరీష తెలియజేసారు. కమిషనర్ హరిత మాట్లాడతూ ప్రజలు వద్దకే పాలనగా, జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఉచితంగా అందిస్తున్న 11 రకాల సర్టిఫికెట్లను ప్రజలు తీసుకుంటున్నారని, గత కొన్ని వారాలుగా వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి సర్టిఫికెట్ల కోసం, వారి దగ్గర దరఖాస్తులు తీసుకోవడం, మంజూరు అయిన సర్టిఫికెట్లను జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా ప్రజలకు ఉచితంగా అందిస్తున్నామని కమిషనర్ హరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంధ్యా యాదవ్, తిరుత్తణి శైలజా, అదనపు కమిషనర్ సునీత, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, నాయకులు తిరుత్తణి వేణుగోపాల్, తలారి రాజేంద్ర, బాలిశెట్టి కిశోర్, రఫి హింధూస్థాని, శ్యామల, పునీత, క్యాంప్ కో ఆర్డినేటర్లు పి. రవి, శశి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ముగింటికే ప్రభుత్వ పాలన : మంత్రి రోజా



వడమాలపేట, జూలై 18 ప్రభాతవార్త: జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికారులు ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తున్నారని మంత్రి రోజా తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వడమాలపేట మండలం వడమాల గ్రామ సచివాలయంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కోసం అధికారులు చుట్టూ తిరిగే అవసరం లేకుండా అధికారులే ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 631 టోకెన్స్ రైజ్ చేసి కుల ధృవీకరణ పత్రాలు 288, ఆధాయ ధృవపత్రాలు 302, ఆధార్ మొబైల్ లింక్ 18 లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మధుసూదన్‌రెడ్డి, ప్రత్యేక అధికారి గీతారాణి, ఎంపీడీవో భానుమూర్తి రావు, తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపీపీ విజయలక్ష్మి, వైస్ ఎంపీపీలు లోకేశ్వరరెడ్డి, ఉపేంద్ర, సర్పంచ్‌లు అంజమ్మ, శ్రీవిద్య, ధర్మయ్య, మాజీ జడ్పీటీసీ సురేష్‌రాజు, నాయకులు కరుణాకర్‌చౌదరి, సుధీర్‌రెడ్డి, ఉమాపతి, సుబ్రహ్మణ్యంరెడ్డి, ప్రతిమ, శేఖర్, నందయ్య, నిరంజన్, వేణు, రాజేంద్ర, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గణనాధుని దర్శించుకున్న సినీ ప్రముఖులు



కాణిపాకం, జూలై 18 ప్రభాతవార్త: ప్రముఖ సినీ నటి కలర్ స్వాతి, నందమూరి చైతన్య కృష్ణలు కుటుంబసమేతంగా మంగళవారం సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొన్నారు. అనంతరం వారికి వేదమండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అలాగే వారు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా ప్రత్యేకపూజలు నిర్వహించారు. వారి వెంట టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సురేష్, బిజెపి నాయకులు జగదీశ్వరనాయుడు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరులో జోరుగా గంజాయి విక్రయాలు

**-ప్రత్యేక బృందాలతో వ్యాపారుల అరెస్టులు**

పలమనేరు, జూలై 18,ప్రభాతవార్త: పలమనేరులో ఇటీవల కాలంలో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతు ఉక్కుపాదం మోపారు.ప్రత్యేక బృందాలతో ఇప్పటి వరకు సుమారు 35 మంది నిందుతులను అరెస్టు చేశారు.పలమనేరు పట్టణంలో 12 మంది నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు 11 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వి.కోటలో 4 కేసులు నమోదు చేసి 12 మందిని అరెస్టు చేసి 20కిలోల గంజాయి,పుంగనూరులో 5 మందిని అరెస్టు చేసి 10కిలోల గంజాయిని,గంగవరంలో ఇద్దరుని అరెస్టు చేసి 3.2 కిలోల గంజాయిని,పెద్దపంజాణిలో ఇద్దరిని అరెస్టు చేసి 2.2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.సుమారు 10 రోజుల వ్యవదిలో కుప్పంలో ఇద్దరు నిందితులు,50 కిలోల గంజాయి,12 కేసులు నమోదు చేసి 35 మందిని అరెస్టు చేశారు.

## అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి సంక్షేమం అందించడమే లక్ష్యం

**-చంద్రగిరి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి**

**-తనపల్లిలో 588 సర్టిఫికేట్స్ అందజేత**



తిరుపతిరూరల్, జూలై18 ప్రభాతవార్త: అర్హత కలిగి సంక్షేమ పథకాలు అందుకోలేని ప్రతి లబ్దిదారుడికి సంక్షేమం పథకాలు అందించాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి "జగనన్న సురక్ష" కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, 11 రకాల సర్టిఫికేట్స్‌ను ఉచితంగా అందజేయడం జరుగుతుందని చంద్రగిరి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి, తిరుపతిరూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. మంగళవారం తిరుపతిరూరల్ తనపల్లిలో ఏర్పాటు చేసిన 'జగనన్న సురక్ష' శిబిరంలో మోహిత్‌రెడ్డి పాల్గొన్నారు. వాలంటీర్లు ప్రతి గడపకు వెళ్ళి, అర్హులను గుర్తించి ఉచితంగా సర్టిఫికేట్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి దృఢ సంకల్పంతో పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తనపల్లి సర్పంచ్ సుబ్రమణ్యంరెడ్డి, కుంట్రపాకం సర్పంచ్ శుభపద్మనాభరెడ్డి, వైకాపా నేత కరమల్ల వల్లీ తదితరులు పాల్గొన్నారు.

## కళలకు జీవం పోసేలా కార్యక్రమాలు

**-వెంకన్న ఆశీస్సులతో ముగిసిన నృత్యనీరాజనం**



తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి: దేశంలో కనుమరుగైపోతున్న పలు రకాల కళలను ప్రోత్సహించి, జీవం పోసేందుకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ఆస్థానమండపంలో మూడురోజులపాటు 700మంది కళాకారులు తమతమ నైపుణ్యాలను ప్రదర్శించారు. సాయి నాట్యాంజలి ఫైనాన్స్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ నంద్యాల ఆధ్వర్యంలో కలియుగవైకుంఠం ఏడుకొండలపై ఏకధాటిగా ఏడుసంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఏడవనెలలో ఏడుగంటలు పాటు స్వామివారికి నృత్యనీరాజనం సమర్పిస్తున్నట్లు నిర్వాహకుడు డాక్టర్ పల్లంశెట్టిసురేష్ తెలిపారు. తిరుమలలోని అస్థానమడపంలో మూడురోజులుపాటు జరిగిన జాతీయ నృత్యోత్సవాలు మంగళవారం ముగిశాయి. స్వామివారి ఆశీస్సులతో, ఆయన చెంత విజయవంతంగా నిర్వహించడం, సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## లక్ష్మణ్ రాహుకేతుదోష నివారణ పూజలు



శ్రీకాళహస్తి,జజులై 18 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను బిజెపి రాజ్యసభ సభ్యులు వి.లక్ష్మణ్ కుటుంబ సభ్యులతో కలసి జరిపించుకున్నారు. ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతు దోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత ఉంది. వి.లక్ష్మణ్ కుటుంబసభ్యులతో వచ్చారు. ఆయనకు దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయన ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించు కోవాలని కోరారు. దాంతో ఆలయ ఎఇఓ సతీష్‌మాలిక్, ఆలయ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, సుదర్శనంలు ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలను వేదపండితులచే సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద జరిపిం చారు. పూజల అనంతరం వారికి అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. స్వాగతం పలికిన వారిలో పట్టణ బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో సుబ్రమణ్యం రెడ్డి, అమర్‌నాథ్ అధ్యక్షుడు గరికపాటి రమేష్‌బాబు,మురళి భారీ ఎత్తున స్వాగతం పలికారు.

## కళాకారులకు ప్రభుత్వం చేయూత 'జగనన్న తోడు' : ఇన్‌చార్జి కమీషనర్



శ్రీకాళహస్తి,జూలై 18 ప్రభాతవార్త : సమాజంలోని చేతివృత్తుల కళాకారులకు ప్రభుత్వం చేయూత ఇస్తుందని శ్రీకాళహస్తి మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ ఉమా మహేశ్వరరావు అన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో జనన్న తోడు ఏడవ విడత నిధులను బటన్ నొక్కి అందించారు.ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు సమావేశానికి హాజరైన చిరువ్యాపారులతో మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలు ప్రజలను ఆదుకొనుటకు పథకాలు రూపొందించి అందిస్తుం దన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ఫుట్ పాత్‌ల మీద తోపుడు బ ండ్లు, కూరగాయలు, పండ్లు,అల్పాహార సెంటర్లను నడుపుకుంటూ జీవనం గడుపుకుంటున్న వారికి చేనేత, సంప్రదాయ వృత్తుల వారికి ఇత్తడి పని చేసే వారు. బొబ్బిలి, వీణ,కలంకారి తదితర చేతి వృత్తుల వారికి జగనన్న తోడు కింద రూ.10వేలు విడుల చేసారన్నారు.తరువాత రూ.11, ఆ తరువాత రూ.13వేలు అందిస్తారన్నారు. వడ్డీలకు రుణాలు పొందిచిరువ్యాపారులు ఇబ్బంది పడకుండా ప్రతి ఒక్కరిని ఆర్థికంగా చేయూత ఇవ్వటానికి ఉచితంగా రూ.10వేలు అందించారన్నారు. ఈ కార్యక్రమాల్లో సిటీ మిషన్‌మేనేజర్ ఎన్ ప్రసాద్ మెప్మా సిబ్బంది రిసోర్స్ పర్సన్ కమ్యూనిటి ఆర్గనైజర్ ఎం. అమ్మాజి, అజిజిన్నిసా, ముంతాజ్‌బేగం తదితరుల సారధ్యంలో మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షా కార్యక్రమానికి...ఎంపిపి. జడ్పీటీసి డుమ్మా



సత్యవేడు, జూలై 18 ప్రభాతవార్త: మండల లోని మదనంబేడు గ్రామ పంచాయితీలో మంగళవారం జగన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ శివరంజని ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ఎంపిపి ప్రతిమ, జడ్పీటీసి విజయలక్ష్మి హాజరుకాలేక పోయారు. ఇక్కడ జరిగిన కార్యక్రమానికి వారు ఎందుకు హాజరు కాలేకపోయారో కారణాలు తెలియ రాలేదు. అయితే వారిస్థానంలో వారి భర్తలు లబ్ధిదారులకు ధృవపత్రాలను అందజేయడం చర్చనీయాంశమైంది. పదవులు భార్యలకు, అధికారాలు భర్తలకు అన్నట్టుగా ఇక్కడ అధికార పార్టీ నాయకుల వ్యవహారాలు సాగుతుండటం మండల వాసులు శోచనీ యంగా భావిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎవరి స్థానం వారి కల్పించి, ప్రోటోకాల్‌ను పాటించాలని మండలవాసులు కోరుతున్నారు.

## స్విమ్స్‌లో పలు విభాగాలను సందర్శించిన సంచాలకులు



తిరుపతి టౌన్, జులై 18 ప్రభాతవార్త : స్విమ్స్ హాస్పిటల్‌లో మంగళవారం ఉదయం స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి సదా భార్గవి సర్జికల్ గ్యాస్ట్రోయాంట్రాలజి, ఎంఆర్‌డి విభాగం, మెడికల్, సర్జికల్ రేడియేషన్ ఆంకాలజిల విభాగాలను అభివృద్ధి పరిచే విధంగా తగు సలహాలు, సూచనలు, ఆదేశాలు జారీ చేసినట్లు సిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలియజేసారు. అనంతరం ఆమె ఆయా విభాగాల అధిపతులకు, వైద్యులకు, టిటిడి ఇంజనీరింగ్ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. అలాగే స్విమ్స్‌కు వచ్చే రోగులకు సత్వరమైన, నాణ్యమైన వైద్య సేవలను అందించాలని సమీక్షా సమావేశాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్జికల్ గ్యాస్ట్రోయాంట్రాలజి విభాగాధిపతి డా. వెంకటరామిరెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్, ఆర్ఎంఓ డా. కోటిరెడ్డి, బయోస్పెషల్ ఆఫీసర్ డా. ఎం. జయచంద్రారెడ్డి, సర్జికల్ ఆంకాలజి విభాగాధిపతి డా. నరేంద్ర, సర్జికల్, టిటిడి ఇంజనీర్లు, మెడికల్, రేడియేషన్ ఆంకాలజి విభాగాధిపతులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పురంధేశ్వరిని కలసి సత్కరించిన నిషిధరాజు

పుత్తూరురూరల్, జూలై 18 ప్రభాతవార్త: విజయవాడ రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యలయంలో నూతనంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన దగ్గుపాటి పురందేశ్వరిని నగరి నియోజకవర్గ బీజేపీ జనతా పార్టీ బీజేపీ మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఎం.నిషిధరాజు మర్యాద పూర్వకంగా కలసి బొకే, శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఒక పెన్న అందించామని, ఈ పెన్నతో రాష్ట్ర ముఖ చిత్రాన్ని మార్చే రాత రాయాలని మనస్పూర్తిగా కోరకుంటున్నామని ఆమెతెలిపారు. రాష్ట్రంలో వంశ వారసత్వ కుటుంబ రాజకీయాలకు చరమగీతం పాడే రాతని రాయాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నగరి మండలం అధ్యక్షులు, పుత్తూరు మండలం అధ్యక్షుడు శ్రీధర్, ఉపాధ్యక్షుడు మధు, నగరి మండల అధ్యక్షుడు కె.ఎస్.పొన్నప్ప, మీడియా కన్వీనర్ వేణు, బీజేపీ నాయకులు తెలిపారు.

## ఆదర్శ ఉద్యోగులకు డిపో మేనేజర్‌చే ప్రశంసాపత్రాలు



తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 18 ప్రభాతవార్త: ఏపిఎస్ఆర్టీసీ తిరుపతి డిపోకు చెందిన డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బంది జూన్ నెలలో తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచినందుకు గాను సంబంధిత డిపో మేనేజర్ టి.బాలాజి సోమవారం ఆయన కార్యాలయం నందు వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించి ప్రశంసాపత్రాలు అందచేశారు.ప్రశంసాపత్రాలు అందుకున్న వారిలో డ్రైవర్లు కె.మాధవయ్య, జి.వనేంద్రుడు, జి.శివకృష్ణ, సి.మురగయ్య, పిఎం.రత్నం, ఎజె.శంకర్, బి.గోవిం దయ్య, యు.నాగరాజు, బివి.కుమార్,ఎజె.రాజా,బి.రెడ్డెప్ప,కండక్టర్లు బి.గంగులయ్య, కెఎమ్.రెడ్డి, మెకానిక్ కెహెచ్ ఎమ్. కుమార్,డిప్యూటీ మెకానిక్ జిఆర్.బాబు,టైర్ మెకానిక్ టిబి.గణపతి,అసిస్టెంట్ మెకానిక్ ఎం.సుధాకర్‌లు ఉన్నారు.ఇందులో ఇంధనం పొదుపు చేసి సంస్థకు తోడ్పాటునందించిన డ్రైవర్లు ఎజె.రాజా,రెడ్డెప్పలకు ప్రశంసాపత్రంతో పాటు నగదు పురస్కారం అందచేశారు.ఈ కార్యక్రమ లో డిపోకు చెందిన అన్ని అసోసియేషన్ నాయకులు,డ్రైవర్లు,కండక్టర్లు,సంబంధిత సూపర్‌వైజర్లు పాల్గొని ఆదర్శ ఉద్యోగులను అభినందించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ బాలాజి మాట్లాడుతూ ఈ ఆదర్శ ఉద్యోగులను మిగిలిన వారు కూడా వారి పనితీరులో ఉత్తమ ప్రతిభ కనబరచాలని కోరారు.

## బూత్‌స్థాయి కమిటీలపై దృష్టిసారించండి

**-భాజపా జిల్లా అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి**



సత్యవేడు, జూలై 18,ప్రభాతవార్త : బూత్‌స్థాయి కమిటీలపై మండల అధ్యక్షులు దృష్టిసారించాలని భారతీయ జనతాపార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి దిశానిర్ధేశం చేశారు. మంగళవారం సత్యవేడు లోని బేరిశెట్టి కళ్యాణమండపంలో జరిగిన నియోజకవర్గ సంస్థాగతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతిఒక్కరూ సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అన్ని సామాజికవర్గ ప్రజలకు కేంద్రప్రభుత్వం సంక్షేమ ఫలాలను అందిస్తుందన్నారు. కట్ల రూపాయలు వెచ్చించి నివాసగృహాలు మంజూరు చేస్తే వాటికి వైసిపి రంగులు వేసుకుని ప్రచారం చేసుకుంటుందని అన్నారు. ప్రతి సంక్షేమపథకానికి కేంద్రప్రభుత్వం నిధులు ఇస్తుంటే, వైసిపి జగనన్న పేరుతో ప్రజల్లోకి తీసుకుని వెలుతున్నారని, వైకాపా సంక్షేమ ప్రచారాలకు అడ్డుకట్టవేయనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సత్యవేడు అసెంబ్లీఇన్‌ఛార్జ్ మునిసుబ్రమణ్యం, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మునికృష్ణయ్య, కార్యదర్శి వాసు, మండల అధ్యక్షులు మునిప్రతాప్, పురుషోత్తం, హరి, మునిశేఖర్, ఆనంద్, విజయ్, కుమరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి పరిస్థితి ఆగమ్యగోచరం: బొజ్జల బృందమ్మ



శ్రీకాళహస్తి,జూలై 18 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వంలో జవాబుదారి తనంతో పని చేసామని, నేడు అధ్వాన్నంగా ఉందని తెలుగుదేశం పార్టీ నాయకురాలు బొజ్జల బృందమ్మ ఆవేదన వ్యక్తం చేసారు. ఇక్కడ ఏరియా ఆసుపత్రికి చంద్రబాబునాయుడు హయాంలో 11 ఎకరాల స్థలం కేటాయించారని రూ.5కోట్లు వెచ్చించి అత్యాధునిక సదుపాయాలతో ఆసుపత్రి భవనాలు నిర్మించారన్నారు. 2014-19లో తాను ప్రయత్నించి డయాల్సిస్ వార్డును ప్రభుత్వంచే మంజూరు చేయించుకొని నిరుపేదలకు సదుపాయం కల్పించామన్నారు. నేడు ఆసుపత్రికి సంబంధించి అభివృద్ధి నత్తనడక నడుస్తుందని బృందమ్మ ఆరోపించారు. ఇక్కడ జరుగుతున్న మరమ్మతులు సత్వరంగా పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఆసుపత్రిలో సేవలందించే డాక్టర్లున్నా వారికి సరైన మార్గంలో నడిపే పాలకులు కావాలన్నారు. తరచూ ఆసుపత్రిలో పరిస్థితిని సమీక్షించాలన్నారు. సుమారు రెండునెలల పాటు ఇక్కడి ఆసుపత్రిలో మెటరిటి వార్డు పని చేయక మహిళలు తిరుపతికి వెళ్ళలేక తిప్పలు పడ్డారన్నారు.

**పార్టీ ప్రచారానికి ప్రాధాన్యత:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయానికి బొజ్జల సుధీర్‌రెడ్డిని శాసనసభ్యుడు చేయటానికి ప్రతి కార్యకర్త సుశిక్షిత సైనికుని వలె పని చేయాలన్నారు. అంతేకాక పార్టీ గెలుపుకు మహిళల చొరవ ఎంతో అవసరం అన్నారు.ఇటీవల చంద్రబాబునాయుడు విడుదల చేసిన పార్టీ కార్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యేరీతిలో వివరించుటకు శ్రీకాళహస్తిలోని ఇంటింటికి వెళ్లి వివరిస్తామన్నారు. ఆమెతో పాటు నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి,మల్లీశ్వరి, మాజీ కౌన్సిలర్ అనిత, సుప్రజ, మహిళలు సరోజనమ్మ, కుమారి, సున్నిమా, చంద్రకళ, సుభాషిణి, సంధ్య, సుజాత, మునిరాజమ్మ, మంజులు, పద్మావతి, తులసమ్మ, దాక్షాయణి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వాడు గర్వపడేలా చేసిన వ్యక్తి అన్న ఎన్‌టీఆర్ : భానుప్రకాష్



నగరి, జూలై 18 ప్రభాతవార్త: అమెరికాలో లాస్ ఏంజిల్స్‌లో నిర్వహించిన ఎన్‌టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని జన్మలెత్తినా తెలుగు వాడిగా పుట్టాలనేలా గర్వపడేలా చేసిన వ్యక్తి అన్న ఎన్‌టీఆర్ అని నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న భానుప్రకాష్ లాస్‌ఏంజిల్స్‌లో నిర్వహించిన ఎన్‌టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నానిగో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భానుప్రకాష్ మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో నంబర్ వన్ స్థానంలో ఉన్న రోజుల్లోనే సాహసోపేత నిర్ణయం తీసుకుని తెలుగుదేశం పార్టీని స్థాపించడమే కాకుండా 9 నెలల్లో అధికారంలోకి తీసుకొచ్చి చరిత్ర సృష్టించిన వ్యక్తి ఎన్‌టీఆర్ అని పేర్కొన్నారు. అన్న ఎన్‌టీఆర్ తన పరిపాలనలో రెండు రూపాయలకే కిలో బియ్యం ఇవ్వడంతో పాటు ఎంతో మంది కూడు, గూడు... గుడ్డ... నినాదంతో కాలనీలు కట్టించి జనతా వస్త్రాలు అందించిన గొప్ప నాయకుడు ఎన్‌టీఆర్ అని పేర్కొన్నారు. అమెరికా వంటి అగ్రరాజ్యంలో అన్న ఎన్‌టీఆర్ శత జయంతి ఉత్సవాలను లాస్ ఏంజిల్స్ ఎన్ఆర్ఐ టీడీపీ అభిమానులు నిర్వహించడం, దానికి తనను ఆహ్వానించడం తన పూర్వ జన్మ సుకృతమని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం రావలసిన అవసరాన్ని ఎన్ఆర్ఐ టీడీపీ అభిమానులు ఎలుగెత్తి చాటాల్సిన అవసరం వచ్చిందని, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిస్థితుల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ తెలుగుదేశం అభిమానులు పాల్గొన్నారు.